RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 09 పేజీలు: 08 సోమవారం 23 జూన్ 2025

# వర్షాకాలంలోనూ ఏరివేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ వర్షాకాలంలోనూ మావోయిస్టు ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా మాట్లాడుతూ"ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు. కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని, ఆయుధాలు వీడి.. అభివృద్ధి ప్రయాణంలో చేరాలని పిలుపునిచ్చారు. వారితో చర్చలు అవసరం లేదన్నారు. సాయుధ పోరాటాన్ని వదులుకుని జనజీవన స్రవంతిలో చేరే వారికి మరింత సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.




# హిందువు హిందువుగా ఉండకూడదా

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మానాడుపై డీఎంకే నేతలు రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. మా మతాన్ని ప్రశ్నించడానికి మీరెవరని ప్రశ్నించారు. హిందువు హిందువుగా ఉండకూడదా అని నిలదీశారు. దయచేసి తమను రెచ్చగొట్టవద్దని అన్నారు. హిందువులను అవమానిస్తారు.. ప్రశ్నిస్తే సెక్యులరిజం అంటారని డీఎంకే నేతలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# శత్రుత్వాన్ని తగ్గించుకోండి

ప్రజా గొంతుక డెస్క్
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడులు నిర్వహించడంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ షెజెష్కియాన్‌తో ఫోన్‌కాల్ ద్వారా మాట్లాడారు.పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిణామాలపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మసౌద్‌తో మాట్లాడిన ఆయన ప్రస్తుతం జరుపుతున్న దాడులను ఆపేయాలని కోరారు. శత్రుత్వాన్ని తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు.



# డ్వాక్రా మహిళలకు శుభవార్త..

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు శుభవార్త అందింది. డ్వాక్రా మహిళల ఆదాయాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది.పథకం ద్వారా మహిళలు వెదురు సాగు చేయనున్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 10 వేల మంది మహిళలను వెదురు సాగు వైపు ప్రోత్సాహించాలని లక్ష్యంగా పెట్టుకుంది కూటమి ప్రభుత్వం.ఉపాధి హామీ పథకం కింద మొక్కలను ఉచితంగా అందిస్తారు. అంతే కాకుండా సాగు కు అవసరమయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే పూర్తిగా చెల్లిస్తుంది. మొదటి దశలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో వెదురు ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతున్నారు. దీంతో డ్వాక్రా మహిళలు రూ. 50 వేల నుంచి రూ. 70 వేల వరకు డబ్బులను సంపాదించవచ్చు. కూటమి ప్రభుత్వం అందించిన ఈ పథకంతో డ్వాక్రా మహిళలు భారీగా డబ్బులను సంపాదించి ఆదాయం పొందవచ్చు. దీంతో మహిళలు సంతోషపడుతున్నారు.



# శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతున్న వరదనీరు

ప్రజా గొంతుక డెస్క్ పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల జలవనరులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో వరద ఉధృతి పెరగడంతో నీటి ప్రవాహం దిగువకు చేరి, తెలంగాణ లోని ప్రాజెక్టులను నింపేస్తోంది.ముఖ్యంగా జూరాల డ్యామ్ మరియు శ్రీశైలం జలాశయాలు వరద నీటితో నిండుతున్నాయి



# "రైతు భరోసా" పంపిణీలో తెలంగాణ సర్కార్ రికార్డు





ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దూసుకెళ్తోంది. ఆరు గ్యారంటీల్లో భాగంగానే రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను ఇటీవల విడుదల చేసింది.కేవలం ఆరు రోజుల్లోనే రూ. 7,700 కోట్లు పంపిణీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.తెలంగాణ రాష్ట్రంలో జూన్ 16 న రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అయితే కేవలం ఆరు రోజుల్లోనే రూ. 7,700 కోట్లు పంపిణీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిందిరైతులకు వానాకాలంలో పెట్టుబడి సాయం కింద విడుదల చేసిన రైతు భరోసా నిధుల పంపిణీలో తెలంగాణ ప్రభుత్వం రికార్డు సృష్టించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 23 జూన్ 2025



## బండరాయి కొట్టి నివసిస్తున్న తుర్కకాషా గ్రామాలను దత్తకు తీసుకుని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:22



బండరాయి కొట్టి నివసిస్తున్న తుర్కకాషా గ్రామాలను దత్తకు తీసుకుని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం ఇట్లు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీర గ్రామం గ్రామ పెద్దలు షేక్ చిన్న ఇమామ్ కోరడం జరిగినది మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ ని మర్యాదపూర్వకంగా కలవడం హైదరాబాదులో హాజ్ హౌస్ లో జరిగినది

# కాంగ్రెస్‌ను కలవరపెడుతున్న సర్వే ఫలితాలు..!


స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాజయం అనివార్యమని చెప్పిన సునీల్ కొనుగోలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ పోటీలు నిర్వహించాలన్న సలహా
ఒక్క ఎన్నిక కోసమే రైతు భరోసా పేరిట డబ్బులు: రైతులలో తీవ్ర అసహనం రుణమాఫీ, బోనస్, వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత
పెన్షన్, రేషన్ కార్డులు లేని బాధితుల ఆవేదనమహిళల్లో 'మహాలక్ష్మి' పథక పట్ల నిరాశా వాతావరణం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మోసం.. గ్యాస్ పైసలు ఇంకా
ఖాతాల్లోకి రాలేదని ఆరోపణలురియల్ ఎస్టేట్ కుప్పకూలడంతో వ్యాపారాలపై తీవ్ర ప్రభావం ఫ్రీ బస్సు పథకం వల్ల గ్రామీణ వ్యాపారులు, ఆటో డ్రైవర్లు నష్టాల్లో



ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారు? ఎన్నికల్లో పార్టీకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యేలా కనిపిస్తున్నాయి? అనే కోణంలో కాంగ్రెస్ అధిష్ఠానం నెమ్మదిగా సర్వేలు చేపడుతోంది. తాజా సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల వ్యూహాలు రూపొందిస్తున్న సునీల్ కొనుగోలు ఒక అంతర్గత సర్వే నిర్వహించినట్లు సమాచారం.ఈ సర్వేలో తెలంగాణలోని దాదాపు 80 నియోజకవర్గాలను కవర్ చేశారట. ఫలితంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి ఉంది అన్న విషయం బయటపడిందని తెలుస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా కోసం ప్రభుత్వం తీసుకున్న హడావుడి చర్యలు ప్రజలకు నచ్చలేదని, ఇది కేవలం ఎన్నికల స్టంట్‌గా వారు భావిస్తున్నారని తెలుస్తోంది. అంతేగాక, రైతులకు వాగ్దానించిన రుణమాఫీ, బోనస్, వడ్ల కొనుగోలు విషయంలో అసంతృప్తి వ్యక్తమవుతోందట. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లపై ఆలస్యం వల్ల సామాన్య ప్రజల్లో కూడా అసహనం పెరిగిందని, 'మహాలక్ష్మి' పథకం అమలులో విఫలమవడం మహిళలను నిరాశలో ముంచిందట.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కేవలం నాయకుల బంధువులకు ఇళ్లు మంజూరు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయని, గ్యాస్ పైసలు కూడా ముప్పావు భాగం లబ్ధిదారుల ఖాతాల్లో పడలేదన్న ఆందోళన నెలకొన్నట్టు సర్వే తెలిపిందని సమాచారం.వాణిజ్య రంగాన్ని చూస్తే%శా% రియల్ ఎస్టేట్ మార్కెట్ కుదేలవడం, ఉచిత బస్సు సదుపాయం వల్ల పల్లె వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడిందని, ఆటో డ్రైవర్లు కూడా ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారని స్పష్టమవుతోంది.ఈ ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్‌లో ఆందోళన నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తలలు పట్టుకుంటున్నారని సమాచారం. పరిస్థితులు ఇలా కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సగం సీట్లు గెలవడం కూడా కష్టమవుతుందని కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చ మొదలైనట్టు తెలుస్తోంది.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ని మర్యాదపూర్వకంగా కలిసిన తుర్కాకాశ ముద్దుబిడ్డ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 22



పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ని మర్యాదపూర్వకంగా కలిసిన తుర్కాకాశ ముద్దుబిడ్డ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరాగ్రామం,,కాశి వారి గూడెం మండలం అనుముల, మా ఒక్క తుర్క,కాషా సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తుర్కాకాశ ఎదురవుతున్నసమస్యలు బండ కొట్టి నివసిస్తున్న తుర్కకాషా గ్రామాలను దత్తకు తీసుకొని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఆదేశాల మేరకు మైనార్టీ కోటలు తురుక,,కాషా ముద్దు బిడ్డలకు స్టోన్ కటింగ్ మిషన్ ప్రభుత్వం నుంచి అందజేయాలని కోరడం జరిగినది వీటి విషయంపై మైనార్టీ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్ హామీ ఇవ్వడం జరిగినది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పిసిసిమహేష్ కుమార్ గౌడ్ మీ తుర్కకాషా సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని గాంధీభవన్లో హామీ ఇవ్వడం జరిగినది జై తెలంగాణ జై తుర్కా,,కాషా జై రేవంత్ రెడ్డి

## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్ధిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-2012 వ సంవత్సర%శీ% లో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరు కలిసి పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన వడ్ల మాధవి ని హైదరాబాద్, మియాపూర్ ప్రాంతానికి చెందిన వడ్ల యాదగిరి తో 2013 లో వివాహం జరిగింది. వారికి సంతానం ఇద్దరు ఆడ పిల్లలు వీరి అనోన్య దాంపత్య జీవితం చాలా సాఫీ గా కొనసాగుతున్న క్రమంలో విధి వక్రీకరించి వివిధ కారణాల వల్ల యాదగిరి మరణించారు. ఆపటినుండి మాధవి, ఇద్దరు పిల్లలు జీవనం కొనసాగటానికి చాలా ఇబ్బంది కర సమస్యలు ఎదురుకొన్నది,ఇద్దరు పిల్లలను తీస్కొని పుట్టింటికి పెద్దగొట్టిముక్ల గ్రామానికి తిరిగి వచ్చి కూలీ, నాలి పనులు చేస్తూ పిల్లల ను చదివిస్తూ జీవితం దుర్భరమైన పరిస్థితి లలో ఎదురుకొంటున్న తరుణం లో నా చిన్న నాటి మిత్రులు నా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని, విశాల హృదయంతో ఆలోచించి రూ:40,000 అక్షరాల నలభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు, నా మిత్రులు చేసిన సహాయం నేను, నా పిల్లలు జీవితం లో మర్చిపోము.ఈ కార్యక్రమం లో చిన్న నాటి మిత్రులు, కుంట నగేష్, ఏనుగు ఎల్లారెడ్డి, తాటి సాయికిరణ్,కుమ్మరి నాగరాజు,గుండ లక్ష్మణ్, కుమ్మరి ఆంజనేయులు, కుక్కల శ్రీకాంత్, కుమ్మరి అనిల్, మన్నే ప్రశాంత్, గుండ రమేష్, గుండ శ్రీకాంత్,గోరకంటి స్వామి,మన్మధరెడ్డి, జిట్టా శ్రీకాంత్ పోతగాళ్ళ నరేష్, నీరుడి శ్రీకాంత్, చెంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమ ప్రభుత్వం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:



మెదక్ జిల్లా.మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా మహేందర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు అండగా నిలుస్తూ వస్తున్నారు. అలాగే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్.ఇచ్చిన మాట ప్రకారం 18 నెలలోనే మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు చొప్పున ఇవ్వడం జరుగుతుంది.రైతులకు ప్రతి ఎకరానికి చొప్పున 6000 రైతు భరోసా,సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది.10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నది నెక్స్ట్ బాడీ ఎలక్షన్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరైనా సరే మన మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని అలాగే గ్రామపంచాయతీ ఎలక్షన్ లోసర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు అన్నిటికి అన్ని వందకి 100% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులను చూసి ప్రజలు అందరూ ఆదరిస్తారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి జై జై రేవంత్ రెడ్డి

# యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు-

ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, ఫాదర్ కిషోర్ ఘనంగా ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



శంషాబాద్, జూన్ 23 (ప్రజా గొంతుక ప్రతినిధి)శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతికి యోగా మార్గదర్శకంగా నిలుస్తోంది," అని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, స్కూల్ డైరెక్టర్ ఫాదర్ కిషోర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శంషాబాద్‌లోని పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొని వివిధ ఆసనాలు ప్రదర్శించారు.పాఠశాల అసెంబ్లీ సందర్భంగా ఫాదర్ అమల్ మాట్లాడుతూ "యోగా అనేది ఆధునిక ట్రెండ్ కాదు. ఇది మహర్షి పతంజలి ప్రతిపాదించిన సనాతన భారతీయ ధర్మశాస్త్ర పరంపర. యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి అనే ఎనిమిది దశల్లో యోగ సాధన కొనసాగుతుంది. ఇది విద్యార్థుల జీవితాలను నైతికంగా, ఆత్మవిశ్వాసంతో తీర్చిదిద్దే మార్గం" అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన యోగా పిరమిడ్ ఆకృతులు అందరినీ ఆకట్టుకున్నాయి. వాటిని ఫాదర్ అమల్, ఫాదర్ కిషోర్ అభినందించారు.ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించడమే కాకుండా, సమాజానికి బలాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనం. ప్రతీ విద్యార్థి రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని పీఈటీలు దిశానిర్దేశం చేయాలి" అని పేర్కొన్నారు.



# అన్న ప్రాసన్న కార్యక్రమానికి హాజరైనకాంగ్రెస్‌పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన దామ ఆనంద్ భార్గవ్ శ్రీమతి కవిత దంపతుల కుమారుడు మన్విత్ సాయి అన్నప్రాసన వేడుక వేమూరి కన్వెన్షన్ హాల్ జొన్నలగడ్డ నందు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు అనుమోలు కృష్ణారావు ఆవుల కిరణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ రావిరాల సత్యనారాయణ పతేపురపు సంగయ్య కోట డేవిడ్ కత్తి పుల్లారావు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండ సిపిఐ జెండా..ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్



ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ జెండా నిలబడి పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం గుర్రంపోడు లో జరిగిన సీపీఐ గుర్రంపోడు మండల 15వ మహాసభ లో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసిన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విదంగా మళ్ళీ సిలిండర్ ధర పెంచడం అన్యాయమని అన్నారు. పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు, ఎరువులు విత్తనాలు సబ్సిడి మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రధాన సమస్య అయిన పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి జిల్లాకు సాగునీరు అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని . కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడి దారుల కొమ్ము కాస్తూన్న కేంద్ర ప్రభుత్వం విధానాలను తిప్పికొట్టాలని నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మహాసభలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బి జగన్, మండల కార్యదర్శి రేపక లక్ష్మీపతి, నాంపల్లి మండల సిపిఐ కార్యదర్శి ఎస్ రమేష్ మండల నాయకులు రామచంద్రరావు మాజీ జడ్పీటీసీ వెంకయ్య మదార్, శంకరాచారి , యాదయ్య,నరసింహ,అమీర్, బి అంజయ్య,ఇస్తారీ,బి శ్రీను. కే నరసింహ చారి,పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితులు ఆర్థికంగా ఎదగాలన్న వరుణ్ కుమార్

ప్రజా గొంతుక హైదరాబాద్



అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర కమిటీ 18 వ కోర్ కమిటీ సమావేశం రెడ్ హిల్స్ లో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో జాతీయ కోఆర్డినేటర్ యస్.వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు ప్రసంగిస్తూ... దళితులు ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి పొందాలని రాబోయే రోజుల్లో జనాభా లెక్కల్లో క్యాస్ట్ సెన్సస్ లో విధిగా పాల్గొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం ద్వారా దళిత సంక్షేమానికి సంబందించిన పథకాలను దళితులకు అందే విదంగా కృషి చేయాలని ముఖ్య%శీ%గా యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. త్వరలోనె గ్రేటర్ హైదరాబాద్ కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకుంటారని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సీనియర్ నాయకులు మధుకర్, భాస్కర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ జై ప్రకాష్, రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు శంకర్, అప్పలరాజు,జాయింట్ సెక్రటరీ ప్రభుదాస్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు మంజుల, సాతిరి వినయ్ కుమార్, ఆర్గనైసింగ్ సెక్రటరీ జక్కుల అశోక్, ఖైరతబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సునీల్ కుమార్,కర్క మహేష్, చక్రి, రమేష్ పాటిల్,మిదాని యస్సీ అసోసియేషన్ నాయకులు మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధేపల్లి నర్సమ్మ దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, పలువురు నేతల నివాళి షాద్‌నగర్, జూన్ 22 (ప్రజా గొంతుక ప్రతినిధి)



గంట్లవెల్లి మాజీ సర్పంచ్ బాధేపల్లి సిద్దార్థ తల్లి నర్సమ్మ ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం నర్సమ్మ దశదిన కర్మ మరియు బౌద్ధ పుణ్య అనుమోధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాద్నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొని నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్య నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నాయకులు ఇబ్రహీం, కరోళ్ల సురేందర్, జాంగారి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, కరణకర్, నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పులిమామిడి విరంజయ గౌడ్, లింగారం యాదయ్య, నాగి సాయిలు, సింగపగ జంగయ్య, డాక్టర్ బుచన్న, అర్జున్ లక్ష్మన్, కొప్పునూర్ ప్రవీణ్, కావాలి జగన్, జాంగారి జంగయ్య, షాద్‌నగర్ జేఏసీ నాయకులు జనార్ధన్, ఆర్జునప్ప, టెలిఫోన్ వెంకటయ్య, గొర్ల రాము, కాశన్నా, రంగయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# పేదోడి సొంతింటికల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్ పత్రాలతో లబ్ధిదారుల ఆనందం వ్యక్తం.డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి.మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేటాయించడం జరుగుతుందని అన్నారు.పేదవారి సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నమని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 7లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిందని హెద్దెవా చేశారు.కాని ఇప్పుడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తుందని అన్నారు.పేద వాడి కలలను నిజం చేయడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు అందేలా ముందుకు సాగుతున్నదని అన్నారు.ఇళ్లు రానివారు బాధపడొద్దు.విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాదని కొనియాడారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినాఒక్కొక్క హామీని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తున్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ఆనందం,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,దొమ్మ బాబు,ఊరడి చంద్రయ్య,చాకలి కృష్ణయ్య,కర్రె విష్ణు,డప్పు శ్రీనివాస్,ఘంటసాల పెంటయ్య,తుప్పలి వెంకట్ రాములు,బోయిని కృష్ణయ్య,సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,కొడుదుటి కిష్టయ్య,భాను,దొమ్మ వెంకట్,నాగని మురళి,మోత్కుర్ రాములు,గుడల యాదయ్య,రవి,రాములు,పోతగళ్ల వెంకటయ్య,బాలయ్య,బీమయ్య, చిన్నయ్య బాలమ్మ,అనంతమ్మ, బసమ్మ,బాలకిష్టమ్మ,నీలమ్మ,ఇందిరమ్మ ఇళ్ల సభ్యురాలు పద్మ,ప్రణీత,పార్థసారథి తదితరులు ఉన్నారు.



# 7వ వార్డులో రూ.4 కోట్లు మంజూరు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి

"కొప్పునూరు చెప్పాడు వీర్లపల్లి చేశాడు" అంటూ హర్షాతిరేకం వ్యక్తం చేసిన ప్రజలు
షాద్‌నగర్, జూన్ 22 (ప్రజా గొంతుక ప్రతినిధి):

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. స్థానిక ఫ్రీడమ్ పార్క్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "వార్డులో ఉన్న సమస్యల గురించి కౌన్సిలర్ అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ ద్వారా తెలుసుకున్నాను. వెంటనే స్పందించి, పెద్దలతో సమావేశమై 20 సమస్యల జాబితా తీసుకున్నా. వాటిలో 15 పనులకు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించాను" అని తెలిపారు.పురపాలిక అభివృద్ధి కోసం ఇప్పటికే 100 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఈశ్వర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, అయ్యప్ప కాలనీ, సీఎస్కే, చటాన్‌పల్లి తదితర 18 కాలనీల్లో రోడ్లు, అంతర్గత కాలువలు, పార్కు అభివృద్ధి, అమృత్ 2 ద్వారా తాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టనున్నట్టు వెల్లడించారు. "రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తాను"ఎమ్మెల్యే స్పష్టం,ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యలపై ముందుగా దృష్టి పెట్టాలి. రాజకీయాలను పక్కనపెట్టి పనిచేస్తున్నా. సమస్యలు వచ్చినప్పుడు నాయకుల ద్వారా నాకు తెలియజేస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తాను. మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే ప్రజల సహకారం కీలకం" అని అన్నారు."కొంతమంది అధికారం కోల్పోయిన బాధలో అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించేందుకు కట్టెలు పెడుతున్నారు. కానీ ప్రజల ఆశీస్సులతోనే ముందుకు సాగుతున్నా. ఆరు నెలల్లో షాద్‌నగర్ మున్సిపాలిటీని పూర్తిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీవాసుల కృతజ్ఞతలు కొప్పునూరు ప్రవీణ్ స్పందనఈ సందర్భంగా కాంటెస్ట్ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "మా కాలనీల్లో అభివృద్ధి కొరకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే శంకర్ కీలకంగా వ్యవహరించారు. ఆయన సూచనలతోనే ఈశ్వర్ కాలనీతో పాటు 18 అనుబంధ కాలనీల్లో పనులు చేపట్టబోతున్నాం. ప్రజలు ఇచ్చిన మద్దతుతో అభివృద్ధికి నా వంతు పాత్ర పోషిస్తాను" అని తెలిపారు.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, బస్వం, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, మంచిరేవుల అశోక్, కరుణాకర్, డాక్టర్ బండారి రమేష్, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 23 జూన్ 2025

# కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ జోకర్..ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి/ హుజురాబాద్ /రాజు యాదవ్



– కేసీఆర్ కాళేశ్వరం,కేటీఆర్ కారు రేసింగ్,కవిత లిక్కర్ స్కాంల చుట్టూ తిరుగుతూ ఉంటే.ఇవి సరిపోక కౌశిక్ రెడ్డి అనే ముల్లకంపను మీ చుట్టూ తగిలించుకుంటున్నారు.– బెదిరింపులు,వసూళ్ళు,ఇదే కౌశిక్ రెడ్డి రాజకీయం – బెదిరింపు కేసుకు,కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.– బాధిత మహిళా ఫిర్యాదు చేస్తే అది ఫాల్తుకేసా?.– దమ్మక్కపేటలో పైప్ లైన్ పనులకు శ్రీకారం.– హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం..హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని,ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని,భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ప్రారంభం చేశారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన అది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్,హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని,అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు.ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ,ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ?ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధిరౌడీలాగా,రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని అన్నారు.మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్,హరీష్ రావు ను ప్రశ్నించారు.ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని,నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి,స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ,ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నంబరు ప్లేట్‌లేని ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా

... అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్

జమ్మికుంట మండలం పరిధిలోని విలాసాగర్, కొండపాక గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా మళ్లీ వేగం పుంజుకుంది.నంబరు ప్లేట్‌లను తొలిగించిన ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ దందా స్థానికుల కళ్లకు కన్పిస్తున్నా, సంబంధిత అధికారుల స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎవరెవరు ఈ అక్రమ వ్యాపారానికి మద్దతుగా ఉన్నారో బయటపెట్టాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని, నంబరు ప్లేట్‌లు లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మండల అధ్యక్షునికి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22, చిన్నంబావి:-



%చిన్నంబావి మండలంలోని వాల్మీకి చౌరస్తాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొగ్గు కురుమయ్యను వాల్మీకి సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య. మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ వాల్మీకి సోదరులు పార్టీ ముఖ్య నాయకుడిని అన్ని పార్టీల వాళ్ళు సత్కరించడం మహా అద్భుతమైన అనుభూతిని ఇచ్చిందన్నారు. బిజెపి పార్టీ తనపై నమ్మకంతో మండల స్థాయిలో ఉన్నత పదవికీ అవకాశం కల్పించిందని పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరిస్తామని,పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సుధాకర్ నాయుడు, సత్యనారాయణ, రాజ్ కుమార్, తిరుపాలు, వెంకటేష్ నాయుడు, మధు, గోపినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే ఎన్ఈపి 2020 వారి సిసిఆర్టి ట్రైనింగ్ లో పాల్గొనున్న ఉపాధ్యాయురాలు కవిత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 22:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎన్. కవిత మేడం తన వినూత్న బోధన పద్ధతులతో జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.తన వినూత్న బోధనల పద్ధతులతో ఎస్సీఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమంలో పాల్గొని జాతీయస్థాయి కి ఎంపిక కావడం జరిగింది.శ్రీమతి కవిత మేడం రాష్ట్రస్థాయిలో జరిగిన బెస్ట్ ప్రాక్టీసెస్ ఢిల్లీలో ఎన్ఇపి 2020 వారి సిసిఆర్టి ట్రైనింగ్ పాల్గొనే అవకాశం వచ్చింది.జులై 3 నుంచి జూలై 15 వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో ఆమె తన వినూత్న బోధనా విధానాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశం కలిగింది. కవిత మేడంని మండల ఎంఈఓ బుచ్చ నాయక్, మరియు ఉపాధ్యాయులు ప్రశంసించడం జరిగింది.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.

సత్యం విద్యా మందిర్ హైస్కూల్ లో యోగా కార్యక్రమం.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, శభాష్ పల్లి గ్రామంలోని సత్యం విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యోగ కార్యక్రమాలను సత్యం విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పుట్ట మహేందర్, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో యోగా ఆసనాలను, యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు, పాఠశాల విద్యార్థులను పెద్ద సంఖ్యల్లో పాల్గొని యోగాసనాలను వేయడం జరిగింది.

# ఈటల సేవలు తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఆధారం

ఎంపీగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఈటలకు నేతల అభినందనలు
హైదరాబాద్, జూన్ 22 (ప్రజా గొంతుక):



మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించిన "ఆశీర్వాద సభ"లో బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ. కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ, ముకుంద్, తదితరులు పాల్గొన్నారు. సభ వేదికపై నేతలు ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.పేదల పక్షంలో నిలిచే నాయకుడు %-% నెల్లి శ్రీవర్ధన్ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ"ఈటల రాజేందర్ నిత్యం పేదల కోసం ఆలోచించే, వారి కోసం పనిచేసే ప్రజాప్రతినిధి. తెలంగాణ ఉద్యమం కాలం నుంచి ఆయనతో నా ఆత్మీయ అనుబంధం కొనసాగుతోంది. 2011లో నేను ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో కూడా ఈటల మద్దతు నాకు నిలిచింది. ఇప్పుడు బీజేపీలో చేరిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి మరుపరానిది" అని అన్నారు."దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గానికి ఎంపీగా ఎన్నికై, ప్రజల మధ్య ఉండే నేతగా పేరొందిన ఈటల బీజేపీ విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు.బడుగు వర్గాలకు ఆశాజ్యోతి %-% అందే బాబయ్య ఇక అందే బాబయ్య మాట్లాడుతూ "తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ఈటల రాజేందర్,నాయకత్వం ఓ ఆశాజ్యోతి. ఉద్యమ సమయంలో ఆయన చూపిన నిబద్ధత, పార్టీ వదిలించడంలో ఎదుర్కొన్న అన్యాయాన్ని చూశాము. అప్పుడు ఆయనతో నడిచిన నేతలలో నేనూ ఉన్నాను. ఇప్పుడు ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుంది. తెలంగాణలో బీజేపీ ప్రబలంగా ఎదుగుతుంది" అని తెలిపారు."ఇలాంటి నాయకులు పార్టీకి వరం" అని వ్యాఖ్యానించారు.ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఈటల కి అభినందనలు తెలిపారు. సభ శ్రద్ధగా, జాతీయ గీతంతో ముగిసింది.

# మండల ప్రజల యోగక్షేమాలే నాకు ముఖ్యం.

పదవి ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజా సేవకై పరితపిస్తా.
అని తెలిపిన మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:




మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి, ప్రముఖ సంఘ సేవకులు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, పీఎంజి యువసేన అధ్యక్షులు పబ్బ మహేష్ గుప్తా. తాను జెడ్పిటిసి పదవి పొందినప్పటి నుండి, మండల ప్రజల సంక్షేమం కోసం, పేద ప్రజల యొక్క కష్టాలను చూసి తన కష్టాలుగా భావించి అనునిత్యం, మండల ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నారు. కరోనా సమయంలో మండలంలో, మరియు గ్రామాలలోని ప్రజలకు తన వంతు సహాయంగా నిత్యవసరాల సరుకులు పంపిణీ చేయడంలో, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించడంలో, పబ్బ మహేష్ గుప్తకు సాటి లేరని చెప్పవచ్చు. ఏది ఏమైనాప్పటికీ పదవున్నా లేకున్నా అనునిత్యం ప్రజాసేవకే తన జీవితం అంకితం చేయడంలో తనకు తానే సాటి అని చెప్పుకోవచ్చు. మండల ప్రజలను, తన తోబొట్టులుగా అన్నదమ్ములుగా అక్కచెల్లెళు ్లగా భావించి, వారి యొక్క కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న యువ నాయకుడిగా ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకోవడం జరిగింది. దేవుడి ఆశీస్సులతో, మండల ప్రజల దీవెనలతో, రాబోవు రోజుల్లో జరిగే ఎన్నికలలో ఉన్నతమైన పదవులను పొంది మరి మీ సేవా కార్యక్రమాలను చేయాలని పబ్బ మహేష్ గుప్తా అభిమానులు, మండలం ప్రజలు భగవంతుని కోరుకుంటున్నారు.



# అల్ ఇండియా బంజారా సేవ సంఘం జగిత్యాల జిల్లా నూతనప్రధాన కార్యదర్శిగా : బానోత్ రమేష్ నాయక్

జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ ఏకగ్రీవ నియమక పత్రం అందజేత
ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జూన్ 22

జగిత్యాల జిల్లా అల్ ఇండియా బంజారా సేవ సంఘం జగిత్యాల జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా బానోత్ రమేష్ నాయక్, గ్రామం చితలూరు,మండలం రాయికల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు భుక్యా గోవింద్ నాయక్ అందజేశారు. ఆదివారం శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్ జరిగిన సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సమస్యల పై ఎనలేని పోరాటం చేయాలని, జాతి బలోపేతానికి కృషి చేయాలని, జాతి ప్రజలకు ఆపద వచ్చినప్పుడు ముందు ఉండి పోరాటం చేయాలని, సేవ చేయాలని కోరారు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ జాతి ప్రజల శ్రేయస్సుకు, ఐక్యతకు కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర శ్యామ్ నాయక్ కు ధన్యాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, పాల్త్య ప్రభాకర్ నాయక్, మలోత్ నరేందర్ నాయక్,తిరుపతి నాయక్, గుగ్లావత్ చిరంజీవి నాయక్, భూక్యా రాకేష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్, గుగ్లవాత్ రవి నాయక్, పాల్త్య వెంకటేష్ నాయక్, మాలోత్ రాజేందర్ నాయక్, మలోత్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యాస నర్మదకు ఘన నివాళి

అంతిమయాత్రలో పాల్గొన్న మామిడి వెంకట్ రెడ్డి
వలిగొండ జూన్ 22 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని.మొగిలిపాక గ్రామానికి చెందిన యాస నర్మదా పార్థివ దేహానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతు నర్మదా మానవతావాది అని సాటి మనుషుల ఎడల ప్రేమ దయ గుణంతో పేదవారిని అనేక సహాయం చేయడం జరిగిందని నర్మద లేని లోటు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు కార్యక్రమంలో ఆర్ టీ ఏ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, నర్మద కుమారులు మదన్ మోహన్ రెడ్డి,అశోక్ రెడ్డి, యాస కృష్ణారెడ్డి,ఆదర్శ రైతు యాస నర్సిరెడ్డి, యాస నిశేఖర్ రెడ్డి యాస అంజిరెడ్డి, నరేంద్ర చారి, ముద్దసాని నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం నూతన ధర్మ సత్రం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 22:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికింద్రాపూర్ దేవస్థానం వద్ద భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన ధర్మసత్రం (కాటేజ్ ) దంపతులు దాత శ్రీ కాసుల బాలకృష్ణారావు శోభారాణి హైదరాబాద్ వాస్తవ్యులు వారి సొంత నిధుల నుండి భక్తుల సౌకర్యార్థం కాటేజ్ నిర్మించదలచినారు. వారికి శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి భక్తులకు, ఎల్లవేళలా లక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహం ఉంటుందని పూజారి ధనుంజయ శర్మ తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుల చేరిక

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ యువకులు బి .శేఖర్ మరియు బి రాజు మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, ఎక్స్ వార్డుమెంబర్ శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, గణేష్, బి . శివ, జాకీర్, మైనారిటీ అధ్యక్షులు షఫీ, కె .యెల్ల రెడ్డి, అజయ్, గఫ్ఫార్, ఫారీన్ ఖాన్, ఎండీ అసిఫ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ పై పారదర్శకత ఉండాలన్న డాక్టర్ చంటి ముదిరాజ్

ప్రజా గొంతుక హైదరాబాద్



సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు.నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. అక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేంధర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కిఫ్ఫాయత్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర కార్యదర్శి చింతల క్రిష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వై కార్తీక్ రెడ్డి, బి లక్ష్మణ్, ఆర్ లక్ష్మణ్, వి గణేష్, వి శ్రవణ్ కుమార్, రామకృష్ణ, అశోక్,33 జిల్లాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఉపేందర్

ప్రజా గొంతుక ప్రతినిధి/ఖమ్మం



గొర్రెల పెంపకం దారుల సంఘ మండల అధ్యక్షుడిగా ఉపేందర్. ఆదివారం ఖమ్మం పట్టణంలో రామకృష్ణ పంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల బహిరంగ సభ ను నిర్వహించారు. ఈ సభలో నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్ ను నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ నియామక పత్రం ను అందించారు.ఈసందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తన మీద నమ్మకం తో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఆయన అన్నారు.సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వేంకటనర్సయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్, యాదవ్ సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు,మల్లెబోయిన శ్రీనివాస్ రావు,మన్నె కృష్ణ,చిలకల భుషయ్య,బుర్ర నాగభూషణం,బాలిన కోటయ్య,నేతుల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి

పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ ప్రజా గొంతుక జూన్ 22 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి








ములకలపల్లి:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ ప్రభుత్వాన్ని విమర్శించారు.ఆదివారం నాడు ములకలపల్లి మండలం లో ముత్యాలంపాడు గ్రామం పగడాల వెంకన్న నగర్ లో ప్రగతిశీల యువజన సంఘం మండల జనరల్ కౌన్సిలింగ్ సభలో ఆయన మాట్లాడరు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా,ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్ల పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ...మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది.యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని,పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సభ కు ఓరుగంటి శీను,వగెల వెంకటేష్ అధ్యక్షత నిర్వహించగా సంఘ మండల కార్యదర్శి పదం లక్ష్మణ్ రావు అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఈసం అశోక్,పద్దం లక్ష్మణ్ రావు లను ఎన్నుకోవడం జరిగింది.కోశాధికారి కొద్రుం సాయి,ఉపాధ్యక్షులుగా వగ్గేలా వెంకటేష్,సహాయ కార్యదర్శిగా కీసరి బాబురావు,సభ్యులుగా పోడియం కిరణ్ కుమార్,తెలం సోమయ్య మడకం రాజు,ఊకే ఆదినారాయణ,సవాళ్ల శివ తదితరులను కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో యువతరాన్ని ఉద్దేశి సిపిఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,సిఎల్సి జిల్లా కమిటీ సభ్యులు బండారు నాగేంద్రబాబు,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కల్లూరి పద్మ,నూప సరోజిని యువకులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ వై ఎల్ నాయకులు ఈసం శివ,తానం రాజకుమార్ ఈసం బాలరాజు,ఈసం విజయ్ మరియు కారం బాలరాజు గడ్డం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 23 జూన్ 2025



# బొడ్రాయి దేవత మూడవ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా..మాజీ మంత్రిఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్‌లో బొడ్రాయి దేవత మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి హాజరయ్యారు.ఈ సందర్భంగా బొడ్రాయి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు

డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 22)సూర్యాపేట:

డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దని మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల హైస్కూల్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎస్వీ కళాశాల గ్రౌండ్ లో ఉదయం వేళ వచ్చే పాదాచారులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా ఆదివారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు పదార్థాల నిర్మూలనకు తన వంతు క జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో ప్రత్యేక ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని మోడ్రక్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైకు పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహించారు.

# పథకాలను రాక్షస రాజకీయం చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దే: మంత్రి తుమ్మల

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఔటర్ రింగ్ లోపల సాగు భూములకు రైతు భరోసా %-% ప్రతీ గుంటకు సాయం,రెండు రోజుల్లో ఖాతాల్లోకి నిధులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రైతు సంక్షేమం అంటే బీఆర్ఎస్‌కు తెలుసని చెప్పే నేతలు పథకాలను రాజకీయ లబ్ధి కోణంలో వాడుకోవడం తగదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు.ఓఆర్ఆర్ లోపల 2.18 లక్షల ఎకరాల్లో 93 వేల ఎకరాల వరకు వెంచర్లు ఉన్నాయని,మిగతా సాగు భూములకు రైతు భరోసా నిధులు చెల్లిస్తామని స్పష్టం చేశారు.ప్రతి గుంట పంట భూమికి మద్దతుగా నిలవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.మేము 7,770 కోట్లు కేవలం 6 రోజుల్లో ఖర్చు చేశాం.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్రలో మరచిపోలేని ఘట్టం అని ఆయన పేర్కొన్నారు.

# గౌర్రెవెంకట్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22 :



మెదక్ జిల్లా. శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌర్రె వెంకట్ రెడ్డి కాలుకు గాయంతో చికిత్స నిమిత్తం బేగంపేట్ లోని కిమ్స్ హాస్పటల్ లో చేరడం జరిగింది. పరామర్శించడానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, వెంట మాజీ జిల్లా జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్,శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాముండ మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,రంగయ్యగారి రాజీరెడ్డి ఉన్నారు.

# కర్ణాటక కిషన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఇమ్మడి సోమనరసయ్య

ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 22)సూర్యాపేట:




భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్ 75వ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని సాయిబాబా ఫంక్షన్ హాల్లో బంధువులు మిత్రులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమ నరసయ్య పాల్గొని కర్నాటి కిషన్ కు అంగుళికము తోడి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి సోమ నరసయ్య మాట్లాడుతూ 75 సంవత్సరాల వయసులో సైతం ప్రజాసేవ చేస్తూ ఆర్యవైశ్యుల ఉన్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మీరు వెంట జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొరిశెట్టి కోటేశ్వరరావు మాజీ ఆర్యవైశ్యయువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం తదితరులు ఉన్నారు..

# పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి భాద్యత

నందగిరి వెంకటేష్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



పర్యావరణన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి విధి అని బీజేపీ రెడ్డిబావి బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేష్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల పరిధిలోనీ రెడ్డిబావి గ్రామంలో పర్యావరణ సంరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని, ప్రాణవాయువు ఇచ్చే చెట్లను పెంపొందించాలని, ఉద్దేశంతో గ్రామంలో యువత సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ డెబ్బై ఎనిమిది యేండ్ల స్వతంత్ర భారతదేశంలో ముప్పై ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని మాట్లాడారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని దైర్యం కలిగింది. ఆ దైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు తొమ్మిది % రిజర్వేషన్లు దక్కాయి.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎస్ లింగోటం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా చేగూరి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా తూర్పింటి నవీన్ కూమార్, ప్రధాన కార్యదర్శిగా తూర్పిటి గణేష్, కార్యదర్శిగా పులిగిల్ల అనిల్, కోశాధికారిగా పిట్టల ఈశ్వర్,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ, నాయకులు తూర్పింటి యాదయ్య, తూర్పింటి రాములు, తూర్పింటి బిక్షపతి, చేగూరి మల్లేష్, చేగురి శ్రీను, పిట్టల భిక్షమయ్య, పులిగిల్ల లింగస్వామి, పులిగిల్ల బిక్షపతి, బొగ్గుల ఇస్తారు, తూర్పింటి కిష్టయ్య , చేగురి నరసింహ, బండల నరసింహ, తూర్పుంటి విజయ్, తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి 25 కోట్లు కేటాయించాలి

" తెలంగాణ ఉద్యమకారులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు సిపిఐ
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పడి 70 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది.ఈ ఆరోగ్య కేంద్రానికి 11 మండలాల గ్రామ ప్రజలు ఆరోగ్యరీత్యా వస్తూ ఉంటారు.నిత్యం ఔట్ పేషంట్స్ 500 మంది, గర్భిణీ స్త్రీలు 200 మందితో కలిపి సుమారు 700 లకు పైగా నిత్యం ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుంది.అలాంటి చరిత్ర కలిగిన హాస్పిటల్ ను సందర్శించిన ఉద్యమకారులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు విలేకరులతో మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా 2006 సంవత్సరంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రకటించారని, అప్పటినుండి ఇప్పటివరకు గేటు వద్ద ఏరియా హాస్పిటల్ గా కనిపిస్తూ ,రికార్డులలో మాత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతుందని, 100 పడకల హాస్పిటల్ కావాలని అనేక పోరాటాలు చేసినా కానీ గత ప్రభుత్వము, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలో సుమారు 10 నెలల క్రితం అనేక పార్టీల వారు పోరాటాలు చేసి ఆరోగ్య శాఖామాత్యులకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా సమాచారం అందజేసిన నిమ్మకు నీరెత్తినట్లుగా కనిపిస్తుందని, నకిరేకల్, చౌటుప్పల్ మండలాలలో 30 పడకల హాస్పిటల్ కు 20 సంవత్సరాల చరిత్ర లేదు కానీ, వంద పడక హాస్పిటల్ గా ప్రకటన చేసి బడ్జెట్ విడుదల చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి . ఇంత చరిత్ర కలిగిన రామన్నపేట ఆరోగ్య కేంద్రం వెనకబడిపోతుంది.మొన్న శుక్రవారం రోజున ఉద్యమకారులు, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్థానిక సమస్యలను అందుబాటులో ఉన్న డాక్టర్లతో మాట్లాడామని, హాస్పిటల్ సిబ్బంది 22 మందికి గాను నలుగురు మాత్రమే పని చేస్తున్నారని, రామన్నపేట హాస్పిటల్ ఆవరణంలో ఉన్న చెట్ల ద్వారా వాటి వేర్లు పాత భవనం గోడలను ఛేదించి మరుగుదొడ్ల లోకి ప్రవేశించి డాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితులతో కూడుకున్న సమస్య ఏర్పడింది.అందుకు కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల 76 లక్షలు మంజూరు చేశామని ఒప్పుకున్న, రాష్ట్ర ప్రభుత్వం దానికి మిగతా ఖర్చులు పెట్టుకోమని కేంద్ర ప్రభుత్వం అడగగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లేదని చెబుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు నిధుల మంజూరు చేసి వంద పడకల హాస్పిటల్ గా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారులుగా కోరుతున్నాము. అంతేకాకుండా రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు నిధులు కేటాయించడమే కాకుండా రామన్నపేట మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని, లేని పక్షంలో రెండు మూడు రోజులలో మండలంలోని అన్ని పార్టీల నాయకత్వంతో మరియు అన్ని గ్రామాల మాజీ సర్పంచులతో, ఎంపీటీసీ లతో కలిపి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమకారులు ఆధ్వర్యంలో జూలై మొదటి వారంలో పోరాటం సాగిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గంగపురం యాదయ్య, కందుల నరసింహ, పెండెం రవీందర్, నరసింహ చారి, ఇమామ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నర్రగిరికి ప్రజల ఆశీస్సులు సీపీఐ

## శంషాబాద్‌కి కొత్త స్ఫూర్తి

ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నిక ఉద్యమ పంథాలో ముందుండే నాయకుడికి పార్టీ నమ్మకం

శంషాబాద్, జూన్ 22 (మన సాక్షి గొంతుక):



శంషాబాద్ మండల కమ్యూనిస్టు పార్టీ నాలుగో మహాసభలో నర్రగిరిను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, ఉద్యమ శక్తిని ప్రజల్లో నింపుతున్న నర్రగిరి %-% పార్టీ ఆశయాలకు అంకితంగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందారు."నర్రగిరి ఉద్యమ యోధుడు" %-% నాయకుల ప్రశంసఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు పాలమాకుల జంగయ్య పర్వతాలు మాట్లాడుతూ,"నర్రగిరి లాంటి నాయకుడు పదవికి కాదు, పదవి ఆయనకు గర్వించాల్సిన పరిస్థితి. ఉద్యమపథంలో ఆయన చూపిన కృషి, ప్రజలతో కలిసిమెలిసి చేసిన ఆందోళనలు %-% ఇవే ఆయనకు పార్టీ మద్దతునిస్తున్నాయి" అని వివరించారు.ప్రతి గ్రామానికి పార్టీ గొంతు %-% నర్రగిరి సంకల్పంబాధ్యతలు స్వీకరించిన నూతన కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ,"ఈ నమ్మకానికి నా కృతజ్ఞతలు. ప్రతి గ్రామానికి పార్టీ విలువలు, ప్రజల సమస్యలపై స్పష్టమైన పోరాటం నా లక్ష్యం. యువతను ఉద్యమ దిశగా మలుస్తాను" అని నిశ్చయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అన్యపు ప్రభు సహాయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించగా, సభ వేదికపై కార్యకర్తల ఘన స్వాగతం అందుకున్నారు.పార్టీకి కొత్త శక్తి %-% కొత్త ఐక్యతఈ ఎన్నికల అనంతరం శంషాబాద్ సీపీఐ శాఖలో కొత్త చైతన్యం కనిపించిందని కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామీణ జనాల్లో పార్టీ పునరుత్తేజంతో కనిపించేందుకు నర్రగిరి నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల నూతన వేతన సవరణ నివేదికను వెంటనే ప్రకటించాలి.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు .ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 22)సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ నివేదికను వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్, రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల కాలం పూర్తయినా కూడా ఇంతవరకు పిఆర్సి రిపోర్టును ప్రభుత్వం విడుదల చేయలేదని, దానివలన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోతున్నారని కావున వెంటనే వేతన సవరణ రిపోర్టును ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మనఊరు బిమనబడి పథకంలో మంజూరై మధ్యలో నిలిచిపోయిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని, రెండు జతల ఏకరూప దుస్తులను వెంటనే అందించాలని, నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల టైటిల్స్ పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలని,ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని ,పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లా కమిటీ సమావేశంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి ,కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం ,వెలుగు రమేష్, ఎస్ సోమయ్య, చిలక రమేష్, డీలాలు ,కే పాండురంగా చారి, కే బాల సైదిరెడ్డి, ఎన్ సాంబయ్య, డి శ్రీనివాసచారి, జి శోభారాణి ,రెడ్డిపల్లి శ్రీనయ్య ,ఆర్ శ్రీను, బి ఆనంద్ ,వివిధ మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మహేశ్వరం గడ్డపై.. గులాబీ జెండా ఎగురవేద్దాం మాజీమంత్రి

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మర్యాద రాఘవేందర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం మనసాన్పల్లి గ్రామానికి చెందిన మర్యాద రాఘవేందర్ రెడ్డి ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో ఆయన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి మాటలకీ, హామీలకీ పొంతన లేకుండా పోయింది. ప్రజలు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనను తలుచుకుంటూ కొనియాడుతున్నారు," అని పేర్కొన్నారు."నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం. అలాంటి సామర్థ్యం, ప్రజానిక వాస్తవికత గల నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి మాత్రమే. ఆమె పట్ల గల నమ్మకంతో, ప్రజల పక్షాన పోరాడాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాను," అని స్పష్టం చేశారు.ఈ చేరికతో మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు

ఎమ్మార్పీఎస్ మహేశ్వర్ మండలం ఇన్చార్జి బక్కని రవి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కల్వకోల్ గ్రామ మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం కల్వకోల్ గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారిని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది కల్వకోల్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీఅధ్యక్షులు :: కొండని కుమార్ ఉపాధ్యక్షులు :: పెంజర్ల భాస్కర్ ప్రధాన కార్యదర్శి :: బక్కని సిద్ధులు కార్యదర్శి :: బదుసు అనిల్అధికార ప్రతినిధి: గుడెపు మహేందర్ మాదిగ కోశాధికారి: లి కృష్ణ మాదిగ సలహాదారుడు: బక్కని అశోక్ కార్య వర్గ సభ్యుడు: గుడెపు రాజు ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు: ఎర్ర భాను ప్రసాద్ మాదిగ ఉపాధ్యక్షుడు: బక్కని సన్నీ సలహాదారుడు:: ఆశపల్లి సాకేత్ ఈ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండని లక్ష్మణ్ మాదిగ, తిరుమలి యాదయ్య, ఆశపల్లి శంకరయ్య, కొండని మహేందర్, బక్కని రాజు, బక్కని రవీందర్, బక్కని అశోక్, కొండని శేఖర్ , తిరుమలి సుధాకర్, బదుసు ప్రవీణ్, కొండని యాదయ్య , పెంజర్ల రాజ్ కుమార్, ఎర్ర నవీన్, తిరుమలి జంగయ్య, గుడెపు శ్రీకాంత్, పెంజర్ల నరేష్,కొండని శ్రీకాంత్, కొండని వెంకటయ్య, తిరుమలి నర్సింహ, కొండని కుమార్,గ్రామ కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది

జగన్నాథపూర్ వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్





జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని జగన్నాథపూర్ నుండి బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్ద కలవని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. రాయికల్ మండలం జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేక శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని,జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ్ నిర్మిస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు రాయికల్ మండల ప్రజలు,గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,వాసం దిలీప్,కోడిపెల్లి ఆంజనేయులు,పరాచ శంకర్,ఉప్పు లక్ష్మణ్, పెందూరు మారుతి,కొమ్ముల ఆదిరెడ్డి,కడకుంట్ల నరేష్,అశోక్,మోబిన్,మంద రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్,రాజారెడ్డి,బాపురపు రాజీవ్,జక్కుల సాగర్,శివ,రాజేష్,ఆనంద్,సంతోష్, భూమయ్య,రాజేందర్,రవీందర్, రమేష్,ప్రసాద్, సాయి,శ్రీనివాస్,జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# దుపెల్లి వీరేశం కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ధర్మాజీగూడెం బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు మరియు మనిటర్ టీవీ గత కొన్ని రోజులు గా పనిచేయడం లేదు అనే విషయాన్ని తెలుసుకుని బిజెపి గ్రామ శాఖ నిర్ణయం మేరకు గ్రామానికి సంబంధించినటువంటి దుపెల్లి వీరేశం నరసమ్మ దంపతుల సహాయ సహకారాలతో పూర్తిగా రిపేరు చేయటం జరిగింది, ఈ సందర్భంగా దుపెల్లి వీరేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది,, ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పకీరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుణిగంటి స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి పిసాటి దామోదర్ రెడ్డి, నాయకులు జక్కల శ్రీశైలం, పగిల్లా లింగారెడ్డి, కొంత కృష్ణారెడ్డి, సురకంటి లింగారెడ్డి, వల్లబోతు యాదయ్య, అంబాల రాములు, ఏశవుని ఉషయ్య, పిసాటి నర్సిరెడ్డి, కొంతం సత్తిరెడ్డి, దుప్పెల్లి శ్రీకాంత్, గ్రామ కారోబార్ జంగం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం 23 జూన్ 2025

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేదాం బక్కని రవి మాదిగ

జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మాన్సన్ పల్లి గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం మాన్సన్ పల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో %వీా్రూ% జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ తో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది మాన్సన్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు :: సంగెం యాదయ్య ఉపాధ్యక్షులు :: ఏర్పుల యాదయ్య ప్రధాన కార్యదర్శి :: ఎద్దు మహిపాల్ మాదిగ కార్యదర్శి :: ఏర్పుల కుమార్ అధికార ప్రతినిధి:ఎద్దు రామయ్య కోశాధికారి:కొండని గణేష్సలహాదారుడు: ఎర్ర మల్లేష్, ఏర్పుల శంకరయ్య, ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల గణేష్ ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ , ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఏర్పుల శంకరయ్య మాదిగ, ఏర్పుల గణేష్ మాదిగ, ఏర్పుల మల్లేష్ మాదిగ, ఏర్పుల యాదయ్య మాదిగ, ఏర్పుల రాజు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.



# నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గాలి రవి కుమార్..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన పులకరం సత్యనారాయణ - రాధిక గార్ల కుమార్తెలు చి!!సుధ,శృతి, అన్విక ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ దేవస్థానం సన్నిధిలోని కూసం ఉపేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్" నందు జరిగినది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిధిగా గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ హాజరై సుధ, శృతి, అన్విక లను ఆశీర్వదించి శుభ ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ సర్పంచ్ షేక్ సయ్యద్ మియా,మాజీ గుర్రంపోడ్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్,మొసంగి సర్పంచ్ ఎన్నమల కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ మండల నాయకులు,బల్గూరి నగేష్, ఇటీకాల శ్రీను,రావుల శ్రీను,బొమ్ము అశోక్, బుషిపాక శ్రీను,సయ్యద్ మియా, కలకొండ శ్రీకాంత్,భరత్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులు జీవనోపాది కోల్పోతున్నారు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో సర్వీస్ రోడ్లు నేటికీ నిర్మాణం కాకపోవటం తో బిజెపి ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్లు పర్యటించి సర్వీస్ రోడ్ల వెంట ఉన్న వ్యాపారులను మరియు చిరు వ్యాపారులని కలిసి సమస్యలు తెలుసుకోనైనది ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే మంత్రి ఈ ప్లే ఓవర్ బ్రిడ్జి సర్వీసు రోడ్ల నిర్మాణ ఆలస్యానికి కారకులు కేంద్రం 114 కోట్లు విడుదల చేసి నా పనులు నేటికీ ఆలస్యం అవుతున్నవి సంవత్సరం క్రితం మొదలైన సర్వీస్ రోడ్లు , సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రైన్ నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని సంబంధాధికారులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు విన్నదించిన కదలిక లేదు ఈ ప్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో సర్వీసు రోడ్ల ఇరుకుగా మారి అనేక ప్రమాదాలు జరిగి పోయి కొందరు క్షతగాత్రులుగా మిగిలినారు పట్టణంలో రోడ్డులో ఉన్న చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోవుచున్నారు వారికి వెంటనే సంతలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది చిరు వ్యాపారుల నుండి ఎలాంటి రుసుములు వసూలు చేయవద్దు మున్సిపల్ కమిషనర్ ఇలాంటి షరతులు లేకుండా మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు ఇచ్చి వినియోగదారులు అందరూ ఒకే చోట అన్ని రకాల వస్తువులు కొనుగోలు చేసే విధంగా సహకరించాలని బిజెపి కోరుచున్నది ఈ పర్యటనలో చౌటుప్పల్ కు కేంద్ర ప్రభుత్వం అందించిన అధ్యాధునిక దోబుగాట్ల చౌటుప్పల్ మున్సిపల్ లో నిర్మాణానికి కోటీ 50 లక్షలు , మినీ ఫంక్షన్ హాల్ క్లబ్ కు , డి ఆర్ డి ఏ ద్వారా కోటి రూపాయలు , చౌటుప్పల్ నుండి సంగం వరకు రోడ్డు విస్తరణకు 18 కోట్లు పెద్ద కొండూరు గ్రామపంచాయతీ , మల్కాపురం అంగన్వాడి కేంద్రం ,జై కేసారం అంగన్వాడీ కేంద్రం , పీపుల్పాడు మరియు ఇతర గ్రామాలలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది 63 పనులకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాకు 8 కోట్ల 47 లక్షలు విడుదల చేసింది. మూడు సంవత్సరాల క్రితం సి ఎస్ ఆర్ పండ్ దివిస్ ద్వారా నాగులకుంట సుందరీకరణకు కోటి 30 లక్షలు కేటాయించిన విషయం ప్రజలకు తెలియజేస్తూ వాటి అవినీతిని వివరించనైనది అలాగే భారీ వర్షాలు కురిస్తే చౌటుప్పల చెరువు నీరు ఎక్కడినుండి వెళ్లాలి ఈ సమస్యకు నేటికీ ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ దారి చూపలేకపోతున్నారు పైగా నీరు ప్రవహించేది స్థలాలను తన అనుయాయుల తో కబ్జా చేయించినారు మొన్నటి వరకు పరిపాలించిన మున్సిపల్ చైర్మన్ గారు ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేకపోయారు కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు మాత్రమే వివిధ అభివృద్ధి పనులకు కేటాయించి చేతులు దులుపుకున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి తీసుకొచ్చి అభివృద్ధికి ఖర్చు చేయలేదని వివరిస్తూ పట్టణ వ్యాపారులను ప్రజలను చైతన్యం చేయనైనది ఈ పర్యటనలో దూడల బిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కైరం కొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం పోలోజు శ్రీధర్ బాబు రిక్కల సుధాకర్ రెడ్డి దిండు భాస్కర్ ఉబ్బు బిక్షపతి కట్ట కృష్ణ పబ్బు వంశీ యాస అశోక్ రెడ్డి కడారి ఐలయ్య వనం ధనంజయ గోషిక పురుషోత్తం అమృతం దశరథ బడుగు కృష్ణ పబ్బతి శేఖర్ తోకల సాయి బుడ్డ సురేష్ గుండెబోయిన వేణు పాలం అశోక్ ఒంగాల రమాకాంత్ కానుగు కొండల్ ఉప్మాగుల నాగరాజు ఓరగంటి భాను ఎరగోని మల్లేశం బాతరాజు గణేష్ శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారుగ్

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ, మరియు, విద్య, ఇందిరమ్మ గృహాల మీద ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆదివారం రోజున జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వర రావు మరియు ఐటీ %ఽ% పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ %ఽ% రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన శాసనసభ్యులు మరియు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.




# జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 22( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో స్వేరోస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది , ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య హాజరయ్యారు. జిల్లాలో స్వేరోస్ నెట్వర్క్ నిర్మాణం భవిష్యత్ ప్రణాళిక, మరియు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగం నాయకులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీల నిర్మాణం నియోజకవర్గ కమిటీల నిర్మాణం మరియు గ్రామ కమిటీల నిర్మాణం ఏ విధంగా చేయాలో మార్గ నిర్దేశం చేయడం జరిగింది,కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దేవన్న అదేవిధంగా కో-కన్వీనర్ నల్లబోతుల కర్ణాకర్ ,జిల్లా అధ్యక్షులు సునందు జిల్లా కమిటీ సభ్యులుసురేష్,వేమన్నరఫీ మధు మరియు అశోక్ పాల్గొనడం జరిగింది.



# పార్థివదేహాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించిన -

గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు, జగదాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 21 ( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం నాగర్ దొడ్డి గ్రామంలో మాజీ సర్పంచ్ చాకలి హుస్సేన్న మరియు కె.టీ.దొడ్డి మండలం కొండాపురంగ్రామంలో నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహాలకు వెళ్లి,వారి యొక్క భౌతిక కాయాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,నక్క రవి,శ్రీ రాములు,గాజుల కృష్ణారెడ్డి,ప్రహ్లాద్,మార్లబీడు మునిరెడ్డి,తాంద్రపాడు ధర్మారెడ్డి,రాయచూర్ కృష్ణారెడ్డి,వీరేష్,గోవిందు,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు....

# మెట్ట సాగు పద్ధతిలో వరి ( మెట్ట వరి సాగు )

ప్రజా గొంతుక జూన్ 22 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ ఖిల్లా నల్గొండ



గుండ్లపల్లి(డిండి) మండలం, ఖానాపూర్ గ్రామంలో మేరుగు నరసింహారెడ్డి అనే రైతు మేట్ట సాగు పద్ధతిలో వరి సాగుచేయడం జరుగుతుంది.ప్రీధి ఇంపాక్ట్ సర్వీసెస్ మండల ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ ఈ మేట్ట వరి సాగుపై క్లుప్తంగా వివరించడం జరిగింది. మనకు వరి పంట పండించడం కొత్త ఏమి కాదు కానీ పండించే పద్ధతులు మాత్రం మారుతున్నాయి, నాటు వేసే పద్ధతిని మనము ఎప్పటినుంచో చేస్తున్నాము. కానీ ఈ మధ్యకాలంలో మనకు కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి అంతేకాకుండా కూలీల కొరత ఏర్పడుతుంది ఇందుకోసం మనం ఇతర గ్రామాల నుండి కూలీలను తెప్పించుకోవలసిన పరిస్థితి వస్తుంది దీనివల్ల ఖర్చులు పెరిగిపోతున్నాయి అయినను సమయానికి నాట్లు వేసే పరిస్థితి లేదు రైతు నాటు అయ్యేంతవరకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సమస్య నుండి రైతులను బయటపడేయడానికి మన శాస్త్రవేత్తలు ఒక పరిష్కారాన్ని కనిపెట్టారు అదే మేట్ట పద్ధతిలో వరి పంట సాగు చేయడం ఈ పద్ధతులో చాలా లాభాలు ఉన్నాయి. ఈ పద్ధతి వానకాలం పంటకు అనుకూలం. ఈ పద్ధతిలో రైతులకు అనేక లాభాలు ఉన్నాయి. ఈ పద్ధతిలో పొలాన్ని బురద చేసి గొర్రు కొట్టనవసరం లేదు కేవలం 3 నుండి 4 సార్లు దుక్కి దున్నితే సరిపోతుంది నారుమడిలో నారును పెంచనవసరం లేదు. నాటు వేయడానికి కూలీలు అవసరం లేదు. కేవలం ఒక గంటలోపే ఒక ఎకరం విత్తడం అయిపోతుంది. ఎకరానికి సన్న రకాలు అయితే 8 నుంచి 10 కిలోలు, దొడ్డు రకాలు అయితే 10 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుంది.నీరు కూడా ఎక్కువ అవసరం లేదు. 20 రోజుల వరకు అవసరాన్ని బట్టి నీరు పెట్టుకుంటే సరిపోతుంది. ఆ తర్వాత మామూలుగా నీరు పెట్టుకోవాలి. వరుసగా పద్ధతిలో ఉంటుంది కాబట్టి గాలి వెలుతురు బాగా తగులుతుంది. కాబట్టి చెడ పీడల బెడద ఎక్కువగా ఉండదు. ఒక ఎకరానికి సుమారుగా 8000 వరకు పెట్టుబడి ఖర్చులు మిగులుతాయి. దిగుబడి కూడా సాధారణ పద్ధతిలో మాదిరిగానే వస్తుంది. ఈ సాగులో కొన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అవి ఏంటంటే ఇందులో కలుపు సమస్య వస్తుంది కానీ వీటి కోసం కలుపు మందులు అందుబాటులో ఉన్నాయి

1. విత్తనాలు వేసిన 48 గంటల లోపు 'పెండిమెథాలిన్' అనే కలుపు మందును పిచికారి చేసుకోవాలి. ఈ మందుతో కలుపు 90% వరకు నివారించబడుతుంది.

2. విత్తనాలు వేసిన 20 నుండి 25 రోజుల వయస్సులో లేదా కలుపు 2 నుంచి 3 ఆకుల దశలో రెండవసారి 'నామిని గోల్డ్ం ఫైరోజో సల్ఫ్యూరాన్ ఇథైల్ లేదా నామిని గోల్డ్ం అస్సర్ట్ కలుపు మందులను పిచికారి చేయడం వల్ల కలుపు పూర్తిగా నివరించబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్ కం డ్రైవర్ రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులనుకఠినంగాశిక్షించాలి

ఎమ్మార్పియస్ మండల కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాదిగ.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో భారతరత్న డా,,బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని చట్టపరమైన కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పియస్ మండల కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాదిగ అన్నారు.మనువాద కుట్రలో భాగంగా జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలిపారు.ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి.ప్రపంచం అంతా బాబాసాహెబ్ అంబేద్కర్ కీర్తిని చెపుతుంటే,భారతదేశంలో ఆ మహానుభావుని అంటరాని తనం,కులం దగ్గరే పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దొంగ నా కొడుకులకు కఠినమైన శిక్ష వేయాలి.చట్ట ప్రకారం దళిత బహుజన సమాజం ఒక్క సారి అందరం పిడికిలి బిగించి ఒక్కటి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.ఇప్పటికైన మేధావులు,కవులు కళాకారులు,ఉద్యమకారులు, అంబేద్కర్ సంఘాలు,వివిధ ప్రజా సంఘాలు కలిసి ఆ గ్రామాన్ని సందర్శించి జరిగిన సంఘటన గురించి తెలుసుకొని పుట్టపహాడ్ గ్రామ అంబేద్కర్ సంఘానికి మన మద్దతు ఇవ్వాలని అన్నారు.

## కుల గణన ద్వారా సామాజిక మార్పు తథ్యం..

రచయిత ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని సన్మానించిన తాడూరి శ్రీమన్నారాయణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



దేశంలో జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓబీసీ వర్గాలలో సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ప్రముఖ రచయిత పరికిపండ్ల నరహరి అభిప్రాయపడ్డారు. ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ వారి స్వగ్రామం బసంత్ నగర్ ల కలిసిన సందర్భంలో తాను రచించిన ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని పరికిపండ్ల నరహరి బీసీ ఉద్యమకారుడు శ్రీమన్నారాయణకు అందించారు. ప్రభుత్వ సర్వీసులో ఉంటూ ఓబీసీలకు దక్కల్సిన హక్కులపై పుస్తకాన్ని రాయడం ఓబిసిల సామాజిక స్థితిగతులను బాహ్య ప్రపంచంలోకి వెలుగు తీసుకురావడం తో ఓ బి సి వర్గాలలో చైతన్యం నింపినట్లు అయిందని తాడూరి శ్రీమన్నారాయణ రచయితకు తెలిపారు. ఓ బి సి వర్గాలలో అంతర్లీనమై ఉన్న కుల సమస్యలు, ఆర్థిక వెనుకబాటుతనం, పాలనలో భాగస్వామ్యం,లేకపోవడం తో అసమానతలు పెరిగిపోతున్నాయని వారిద్దరు అభిప్రాయపడ్డారు. ఓబీసీల చైతన్యానికి నాంది ప్రస్తావనగా ఓ బీసీల పోరుబాట పుస్తకాన్ని రచించి ఓబీసీ సాహిత్యాన్ని కి రూపకల్పన చేస్తున్న కృషికి రచయిత ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాడూరి శ్రీమన్నారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యమకారుడు చాపర్తి కుమార్ గాడ్గే మరియు కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ రామస్వామి లతోపాటు తాడూరి వివేక్ లక్ష్మణ్ కుమార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

మండల కమిటీ అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్ ను 2వ సారి ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

ఎంఎస్పి అధ్యక్షులు ఆనంద్ మాదిగ. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా 2వ సారి జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు ఆనంద్,జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మండల నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు.అదేవిధంగా మొదటి సారిగా మండల సంకృతిక శాఖ అధ్యక్షులుగా బక్కని వెంకటయ్య ను ఎన్నుకున్నారు.ఈ నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు,కమిటి సభ్యులందరికి మెమెంటో అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకటయ్య,ఉపాధ్యక్షులు పి.యాదయ్య,జనరల్ సెక్రెటరీ కొడుదుటి బాను ప్రకాష్,రాజు,బాబు,కోశాధికారి హనుమంత్,పి.బాలకృష్ణ, రాములు,పి.బాబు,పి.భాస్కర్, రాఘవేందర్,రాజశేఖర్,శ్రీను, వెంకట్,వెంకట్,బిచ్చన్న,సురేష్ తదితరులు కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో సంఘము పెద్దలు, ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,బక్కని వెంకటయ్య,నర్సిములు,బాలకృష్ణ రావ్, బంధయ్య,నాగని ఎల్లయ్య, రాంచేందర్,వెంకటయ్య,బక్కని రాములు,వెంకటయ్య,కృష్ణయ్య,వెంకటయ్య,వెంకటయ్య,మాషయ్య,వెంకటయ్య,బాబాయ్య,చెంద్రయ్య,గ్రామ అధ్యక్షులు మేకుల యాదగిరి,చెంద్రయ్య,రాములు, వెంకటయ్య,కృష్ణ,శ్రీనివాస్, శ్రీనివాస్,శ్రీను,భీమయ్య, ఆనంద్,శ్రీను,శ్రీను,సత్యయ్య, రాంచేందర్,ఘంటసాల పెంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కులకు కార్డ్ డిజిటల్ గేట్వే

**ఈ కార్డ్ వికలాంగుల జీవితాల్లో డిజిటల్ ఆధారిత స్వావలంబనఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు దైనంపెల్లి మల్లికార్జున్**

**ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జూలై 22 :**



ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ సమానావకాశాలు ఉండాలి. వికలాంగుల హక్కులను, అవసరాలను గుర్తించి ప్రభుత్వం తీసుకొచ్చిన %ఖణ×ణ% కార్డ్, దేశంలో డిజిటల్ సామాజిక న్యాయానికి దారితీసే వినూత్న పథకంగా నిలుస్తోందని చెప్పడంలో ఏలాంటి ఆతిశోయక్తిలేదు.భారత ప్రభుత్వ సామాజిక న్యాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన %ఖణ×ణ (ఖఅఅనబవ ణఅయిఎఅశ్రీఈఎ ×ణ%) కార్యక్రమం దేశవ్యాప్తంగా వికలాంగులకు ప్రత్యేక గుర్తింపు మరియు కేంద్రీకృత డేటాబేస్ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం కార్డ్ కాదు. ఇది వికలాంగుల హక్కుల గుర్తింపుకి, పథకాల యాక్సెస్కి డిజిటల్ టెక్నాలజీ జోడించిన సాధనం.%ఖణ×ణ% కార్డ్ అనేది వికలాంగులకు వారి వైకల్యం ఆధారంగా ఇవ్వబడే ఒక యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ కార్డ్. దీని ద్వారా వారు అనేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందగలుగుతారు. ఈ కార్డ్తో సంబంధిత సమాచారం కేంద్ర సర్వర్లో భద్రపరచబడుతుంది. దీంతో దేశంలోని ఏ ప్రాంతం నుండైనా వికలాంగులు తమ ప్రయోజనాలు ఉపయోగించుకోవచ్చు. %ఖణ×ణ% – ముఖ్యమైన ప్రయోజనాలుదేశవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే గుర్తింపు %ఖణ×ణ% కార్డుకు ఉంది. ఒక వికలాంగ వ్యక్తికి ఇచ్చే యూనిక్ %×ణ% నెంబర్ దేశమంతా చెల్లుబాటు అవుతుంది. ఇకపై ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క గుర్తింపు కార్డులు అవసరం లేదు.%ఖణ×ణ% కార్డుతో పథకాల లబ్ధి పొందడం మరింత సులభంగా ఉంటాయి. %ఖణ×ణ% కార్డ్తో అనుసంధానం చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, స్వయం ఉపాధి పథకాలు , ఉపకరణాల పంపిణీ వంటి పథకాలు రైలు, బస్సు ప్రయాణ సౌకర్యాలతో పాటు స్కాలర్షిప్ తదితర అన్ని సౌకర్యాలు పొందవచ్చు. ఏ పథకాలు అందుబాటులో ఉన్నాయి? అనే వివరాలను వెబ్పోర్టల్లో పొందుపర్చుతారు. ఇది వికలాంగుల జీవితాల్లో డిజిటల్ ఆధారిత స్వావలంబనను కల్పిస్తోంది.వికలాంగుల హక్కుల రక్షణలో తెలంగాణ ప్రభుత్వం సైతం కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. వికలాంగుల సంక్షేమం పట్ల నిబద్దత చూపిస్తూ, ఇటీవల సదరం సర్టిఫికేట్లను రద్దు చేసి, వాటి స్థానంలో %ఖణ×ణ (ఖఅఅనబవ ణఅయిఎఅశ్రీఈఎ ×ణ%) కార్డులను తప్పనిసరి చేసినది. ఇది రాష్ట్రంలో డిజిటల్ సామాజిక న్యాయం అమలుకు ఒక ముందడుగుగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వికలాంగుల హక్కుల (%ౡాఔణ%) చట్టం (2016) యొక్క లక్ష్యాలను ప్రతిబింబిచేలా ఉన్నాయి ఇటీవల సెర్ప్ (%ూజుౡా%) సిఇవో శ్రీమతి దివ్య దేవరాజన్ %×ూూ% వికలాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. "ప్రతి వికలాంగునికి %ఖణ×ణ% కార్డు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ వేగంగా పూర్తవాలి" ఈ నిర్ణయంలో స్థానిక సంస్థలు, వైద్య అధికారులు, రాష్ట్ర, జిల్లాస్థాయి సంక్షేమ విభాగాలు %ఖణ×ణ% ప్రాజెక్టును మరింత ఉత్సాహంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షల సంఖ్యలో వికలాంగులు ఇప్పటికీ సదరం సర్టిఫికేట్ ఆధారంగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. %ఖణ×ణ%లోకి మారడం వల్ల డేటా స్టాండర్డైజేషన్ తో పాటు డూప్లికేషన్ నివారణ జరుగుతుంది. ప్రతిసారీ సర్టిఫికేట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. పథకాల అమలులో పారదర్శకత లభిస్తుంది. ఇప్పటికే సదరం సర్టిపికెట్ కల్గిఉండి %ఖణ×ణ% కార్డురాని వికలాంగులు లేదా %ఖణ×ణ% కార్డు పోయిన %ష్ష్ష.ంఖ్ఝజశ్రీఖఎఖ్ఝఅఖ్ఝతీస.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తుకు ఆవకాశం కల్పించారు. కార్డ్ను ట్రాక్ చేసుకుని కార్డును డౌన్లోడ్ కూడా చేసుకోవచ్చు. అంతేకాకుండా కొత్తగా సర్టిపికెట్ అవసరమైనవారు మీసేవా కేంద్రల్లో ధరఖాస్తు చేసుకోవాలి. సెర్ప్ సిబ్బంది వరుసక్రమంలో వైకల్య నిర్ధారణ పరిక్షల కోసం హాస్పటల్ పేరు, తేది సమయం ఫోన్ ద్వారా తెలియచేస్తారు. మెడికల్ బోర్డ్ ద్వారా వైద్య పరీక్షల అనంతరం వైకల్యం శాతం ఆధారంగా సదరం సర్టిపికెట్కు బదులుగా %ఖణ×ణ% కార్డు జారీ అవుతుంది.%ఖణ×ణ% కార్డ్ ద్వారా వైకల్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే వికలాంగులు తమ హక్కులను డిజిటల్గా వినియోగించుకునే దిశగా ఒక పెద్ద అడుగు అవుతుంది. ఇది కేవలం ప్రభుత్వ పథకాలకు అర్హత కాదు – ఇది వికలాంగుల హక్కులకు గుర్తింపు.ఇప్పుడు బాధ్యతతో ఈ అవగాహనను మరింతగా విస్తరించాలి. తెలంగాణ రాష్ట్రం %ఖణ×ణ% అమలులో దేశంలో ముందువరుసలో నిలవాలంటే, ప్రభుత్వ యంత్రాంగంతో పాటు వికలాంగుల సంఘాలు, మీడియా అన్నీ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.ప్రతి వికలాంగుడికి ఒకే డిజిటల్ గుర్తింపు – సమాన గౌరవం అదే అసలైన సమాజ న్యాయంగా నిలుస్తుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 23 జూన్ 2025

# మనిషిని ఆకలి నడిపించినంతకాలం ఏ రోగమూఉండదుఅంజిబాబు ఇండ్ల

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:హాలియా: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 22



మనిషిని ఆకలి నడిపించినంతకాలం ఏ రోగమూ ఉండదు.ఎప్పుడైతే ఆశ నడిపించడం మొదలవుతుందో. అప్పుడే రోగాలు మొదలవుతాయి. అందుకే అంటారు పెద్దలు సంతృప్తిని మించిన సంపద దూరాశను మించిన దుఃఖం లేదని మీ దారి ఎటో మీరే తేల్చుకోవాలి... జీవితంలో మనందరం ఒకటి గుర్తుంచుకోవాలి. చెడ్డవారిని పది రూపాయలు ఖర్చుచేసి అయినా సరే వదిలించుకోవాలి. అదే మంచి వారిని పది రూపాయలు ఖర్చుపెట్టి అయినా సరే నిలబెట్టుకోవాలి... మీకు సంతోషం కలిగించే వాళ్ళతో మాట్లాడుతూ ఉండండి. కానీ మీరే సంతోషం అనుకునే వారితో ఖచ్చితంగా మాట్లాడండి. మీ మనసు మీకు హాయిగా ఆనందంగా ఉంటుంది... దెబ్బలు తిన్న రాయి విగ్రహం గా మారి పూజలందుకుంటుందిదెబ్బలు కొట్టిన సుత్తి ఎప్పటిలాగే ఉంటుంది .ఎదురు దెబ్బలు తిన్నవారు. నొప్పి విలువ తెలిసిన వారు మహనీయులు అవుతారు. ఇతరులను ఇబ్బంది పెట్టేవారు ఎప్పటికీ ఉన్న చోటనే ఉంటారు... మనిషికి అందం కంటే మాట తీరే ప్రధానం. మధురమైన మాటలతో కఠిన విషయాన్నయినా అమ్మ వచ్చు గానీ. కటువైన మాటలతో తీయని తేనెను కూడా అమ్మ లేము ఇది నిజం.

# ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా పని సుదర్శన్ ముదిరాజ్

జర్నలిస్టుల హక్కుల సాధనే నా లక్ష్యం... ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జర్నలిస్టుల హక్కుల సాధనే తమ లక్ష్యం అని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్ పని ముదిరాజ్ అన్నారు, ఈ సందర్భంగా ఆదివారం ఓదెల ప్రెస్ క్లబ్లో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల్ల వీరేశం అధ్యక్షతతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుని ఎన్నుకోవడం కోసం దీర్ఘంగా చర్చ నిర్వహించారు. అనంతరం జరిగిన ఓటింగ్లో సుదర్శన్ ముదిరాజ్. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ మాట్లాడుతూ,, నా మీద నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలని నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తూ అదనంగా నామీద బాధ్యతలు ఉన్నందున బాధ్యతలు విస్మరించకుండా ప్రెస్ క్లబ్ కు ఎలాంటి మచ్చ తేకుండా నా వంతు కృషి చేస్తానని అదేవిధంగా ప్రెస్ మిత్రుల హక్కుల సాధన కోసం అనుక్షణం అన్వేషిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రత్యేక చర్య తీసుకుంటానని అన్నారు. జర్నలిస్టులకు ఉన్న సమస్యలను పై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి మనకు రావాల్సినటువంటి సంక్షేమ పథకాలు మనకు కావలసినటువంటి హక్కుల కోసం అనుక్షణం ఆలోచిస్తూ మిత్రుల సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతానని నా యొక్క ప్రయాణంలో జర్నలిస్టులు అభివృద్ధి కోసం జర్నలిస్టుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు నాకు సహా సహకారాలు అందించాలని కోరారు కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల వీరేశం, శ్రీరాముల కొమురయ్య, చెరుకు శంకర్, తోటపల్లి మహేష్, రాచర్ల తిరుపతి, షబీర్ భాష, సల్వాల ప్రశాంత్, వంగ మహేష్, నల్లగొని వెంకటేష్ గౌడ్,బండారి వినోద్, తోకల మహేందర్, అంబాల కుమార్, రాజు, ఏ వన్ రాజు, ఉప్పల శ్రీనివాస్, పాల్గొన్నారు.



# సాగునీరు కాలువ కబ్జా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామంలో గల పిల్లికుంట్ల మత్తడి వ్యవసాయ సాగునీరు కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి కాలువని పూర్తిగా ధ్వంసం చేసి వెంచర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఈ విషయంపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పిల్లికుంట్ల మత్తడి కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అక్రమాలకు చోటులేదు

కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీకి మారిన మర్యాద రాఘవేందర్రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో జరిగినట్టుగా అక్రమాలు దౌర్జన్యాలు కాంగ్రెస్ పార్టీలో జరగవు కాబట్టే పార్టీ మారారు మహబత్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్


ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో రాజకీయ మార్పులపై మహబత్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్ మండిపడ్డారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ కండువా కప్పుకొని ముందున్న పార్టీలో ఆగని కాంగ్రెస్ పార్టీలో కూడా ఉంటదని ఆలోచించినవారు మర్యాద రాఘవేందర్ రెడ్డి అధికార పార్టీ అండదండలు ఉంటాయని అక్రమాలు దౌర్జన్యాలు చేయొచ్చని భావించారు కానీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి గారి నాయకత్వంలో ఇలాంటి నాయకులకు అండదండలు ఉండవు దుర్మార్గపు ఆలోచన చేసే నాయకులకు తావు ఉండదు కనుకనే అక్రమాలు దౌర్జన్యాలు చేసే పార్టీలో కి తిరిగి మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరడం జరిగింది అని ఘాటుగా విమర్శలు చేసిన మొహబత్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జులై 22 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామంలో ఆర్మీ జవాన్ అరికెళ్ల ప్రవీణ్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి ప్రవీణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మారేపెల్లి నందం తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ మహిళ మృతి... సేవా భారతి వెంటనేస్పందన,బంధువులసమక్షం లో గౌరవపూర్వక దహన సంస్కారం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:22



బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ మహిళ రైల్లో ప్రయాణిస్తున్న సమయంలో నల్గొండ రైల్వే స్టేషన్ సమీపంలో ఆకస్మికంగా మృతి చెందారు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించి, పరిస్థితిని బాధ్యతతో తక్షణమే సేవా భారతి నల్గొండ శాఖ దృష్టికి తీసుకువచ్చారు.విషయం తెలిసిన వెంటనే సేవా భారతి కార్యకర్తలు స్పందించి, మృతదేహాన్ని శుచిగా, గౌరవంతో పరిరక్షించి, అవసరమైన అధికార అనుమతులు, ప్రాథమిక విధానాలు అన్నీ పూర్తిచేశారు. అనంతరం, ఆ మహిళ కుటుంబ బంధువులు అక్కడికి చేరుకోవడంతో, వారి సమక్షంలోనే దహన సంస్కారాలు నిర్వహించే ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా సేవా భారతి వారు చూపిన మానవతా స్పందన, బాధిత కుటుంబానికి అందగా నిలవడం, రైల్వే పోలీసుల సహకారం ఇ అన్నీ సమాజానికి ఒక ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచాయి.సేవా భావనతో స్పందించిన సభ్యులకు, సహకరించిన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవా భారతి నల్గొండ కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్ యోగి పగిళ్ల రాము సంకటి వీరేశం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ చైతన్యానికి కళలు దోహదపడాలి

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజా గొంతుక):

ప్రజా చైతన్యానికి సాహిత్యం, కళలు దోహదపడతాయని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎస్.ఆశన్న పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమిటీ హాల్లో జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అలంపూర్ లో నిర్వహించిన శౌర్య యాత్ర, బాలోత్సవం వంటి గత కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను జిల్లా కార్యదర్శి వివరించారు. భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనే కార్మికులకు రైతులకు కూలీలకు మద్దతుగా పాటలను ఆలపించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు నెలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు మండల కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జానపద వృత్తి కళాకారులకు, ఆధ్యాత్మిక రంగంలో భజన కళాకారులకు, సాంస్కృతిక రంగాల్లో పనిచేసే కళాకారులందరికి ప్రభుత్వం తరఫున గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించేందుకు కళాకారులు కృషి చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలోని ప్రజానాట్యమండలి కళాకారులందరూ కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్ కోరారు. సమావేశంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యక్షులు వి.నరసింహ, అభిరామ్, జిల్లా నాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన.. ఎస్సై దీకొండ, రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న స్వామి అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఈమెయి నెంబర్లను సెయిర్ పోర్టల్ ద్వారా %ఒఒఒ.ఎఎఱతీ.గ్రఙ.ఱఅ% వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సెయిర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్ డీటెల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను పొత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ రికవరీ చేసి బాధితునికి అప్పగించడం జరిగింది.అట్టి మొబైల్ విలువ సుమారు రూ. 18,000/- ఉంటుంది.ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ, ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెయిర్ పోర్టల్ ద్వారా %ఒఒఒ.ఎఎఱతీ.గ్రఙ.ఱఅ% వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సెయిర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**







ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో నిర్వహించిన సమీక్షలో పెద్దపెల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సమీక్షలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. మన పెద్దపల్లి జిల్లా నుంచి విద్యాశాఖ అధికారి డి మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు.జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు.లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్ధతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. లిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదని అన్నారు.సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని అన్నారు. లిఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలలో హార్టికల్చర్ పంటలు ఉన్నాయని, వీటిలో 5400 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని తెలిపారు. గత 3 సంవత్సరాల 3073 ఎకరాలలో ఆయిల్ పంప్ పంటలు విస్తరించామని అన్నారు. అంతకుముందు 15 ఎకరాలలో నాటిన ఆయిల్ పామ్ పంట దిగుబడి ఈ సంవత్సరం నుంచి వస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం మరో వెయ్యి ఎకరాలలో విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని అన్నారు. గతంలో పెట్టిన ఆయిల్ పంప్ పంటల నిర్వహణ సబ్సిడీ నిధులు అందించామని అన్నారు. రైతు వేదికల లో సమావేశాలు క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల ఆయిల్ పామ్ విస్తరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మాట్లాడుతూ, 54 క్లస్టర్ పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని, 55 వేల ఎకరాల పత్తి ,మొక్కకంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయని అన్నారు .ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో ఆరుతడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్నామని, జి.పి.ఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 22)సూర్యాపేట:



ఎంతో క్రమశిక్షణ కలిగిన ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో అధిక ప్రాధాన్యత కల్పించినట్లయితే ప్రజాసేవలో ముందుంటారని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమర వాది లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడానికి సూర్యాపేట విచ్చేసిన ఆయన ముందుగా శ్రీ సంతోషిమాత దేవాలయంను దర్శించుకున్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక సేవలో ముందు వరుసలో ఉండే ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, దేవాలయాల్లో ధర్మకర్తలుగా ఆర్యవైశ్యులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లయితే సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగంలో ముందు వరుసలో ఉంటారని తెలిపారు.త్వరలో జరగబోవు గ్రామపంచాయతీ, జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో ఇతర ఎనికల్లో అన్ని పార్టీలు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో త్వరలో ఆర్యవైశ్య భవన్ నిర్మాణం చేపడతామని, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డినీ కలసి భవన నిర్మాణానికి సహకరించాలని త్వరలో కలువనున్నట్లు తెలిపారు. ఇటీవల కోదాడలో జరిగిన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార సభలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి సూర్యాపేట లో ఆర్యవైశ్య భవనం త్వరలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, భవన నిర్మాణ మునకు సహకారం అందిస్తామని తెలియజేయడం అభినందనియ మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు రాజా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గోపారపు రాజు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మం0డ్ల పల్లి మురళీధర్ , ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బోనగిరి విజయ్ కుమార్ కమిటీ సభ్యులు దేవర్శెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రామయ్య, శ్రీనివాస్, బజ్జురి శ్రీనివాస్,గుండా వెంకన్న, గుడిపాటి రమేష్ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన మాదాపూర్ డివిజన్ ప్రజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 22 (ప్రజాగొంతుక ) :



మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాదాపూర్ డివిజన్, సుభాస్ చంద్ర బోస్ నగర్, కృష్ణ కాలనీల నుండి 50 మందికి పై యువకులు మాదాపూర్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ సమక్షంలో, బీజేవైం నాయకులు రాము యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేసారు, బి.ఆర్.ఎస్ పార్టీ నీ ప్రజలు పట్టించుకోవట్లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనా వైఫల్యంతో ప్రజలు నమ్మే పరిస్తితుల్లో లేరని, దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి, దేశ అభ్యున్నతికి తీసుకొచ్చిన సంస్కరణలపై, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ దేశ ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోదీ పై ప్రజలకు అపారమైన నమ్మకం ఏర్పడిందని, తెలంగాణ లో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారేనని స్పష్టం చేసారు, నియోజకవర్గ అభివృద్ధి కోసం అని పార్టీలు మారుతూ వారి స్వయంవృద్ధినీ చూసుకుంటూ ప్రజలను, ప్రజా సమస్యలను గాలికినవదిలేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లపై ప్రజలు విరక్తి చెంది ఉన్నారని అన్నారు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, అందరితో కలిసి పనిచేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిస్తూ, మీకు ఎలాంటి సమస్య ఉన్న మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు, పార్టీలో విక్కీ, స్వామి, గోవర్ధన్ గౌడ్ , వసంత్, మధు,అరుణ్, అరవింద్ ,చందు, కార్తీక్, సాయి, శివ శంకర్, సిద్దు, మోహన్, పార్థు, గణేష్ , నరేష్, శివాజీ, ఈశ్వర్, సోనూ సింగ్, జస్వంత్ , మనీష్, మరియు వారి స్నేహితులు, సన్నిహితులు పార్టీలు చేరగా ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, సూర్యవంశీ, వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 23 జూన్ 2025

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ వెల్గ రాజశేఖర్ రెడ్డి దేవలమ్మ నాగారం ఇంచార్జ్ లు బాబా షరీఫ్ కానుగు శేఖర్ ఏజాజ్ పాషా హాజరైనారు ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధి కి మరియు పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ పార్టీలో ఎటువంటి సమస్యలు ఉన్న అందరూ కూర్చొని సమన్వయంతో ఒక్క తాటిపై నడవాలని పార్టీని అభ్యర్థిని ఇబ్బంది పెట్టే వాళ్లను పార్టీ వారి మీద చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు అదేవిధంగా మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గ్రామాలలో మంచి వ్యక్తిని ఎన్నుకొని అతనికి వెన్నుదన్నుగా నిలబడి గెలిచే వరకు అతని వెంట ఉంటూ సహకరించి సర్పంచిని ఎంపిటిసి జెడ్పిటిసి గెలిపించుకునే దానిలో ప్రతి ఒక్కరు ముందుండాలని కార్యకర్తలందరూ కూడా ఐకమత్యంగా ఉండి గెలుపు కొరకు పని చేయాలని తెలియజేశారు అదేవిధంగా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమకు ఓర్చి ఆర్థికంగా ఖర్చు చేసి నిలబడ్డ అభ్యర్థిని అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు పార్టీలో ఎటువంటి తగాదాలు లేకుండా అందరూ సమైక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కొరకు ముందు ఉండాలని సూచించారు పార్టీ గాని అభ్యర్థికి గాని నష్టం చేసేవారిని ఉపేక్షించే లేదని వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని పార్టీ పరంగా అన్ని చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ నిలబెట్టినటువంటి అభ్యర్థి కోసం కష్టపడి గెలిపించుకోండి బాధ్యత కార్యకర్తలపై ఉన్నదని అన్నారు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలు అనేక రకాలుగా అభివృద్ధి చెందే అటువంటి అవకాశం ఉన్నదని తెలియజేశారు మన ప్రభుత్వం ఉన్నది మన ఎమ్మెల్యే ఉన్నారు మనకు మంత్రులు ఉన్నారు అన్ని రకాలుగా కార్యకర్తలకు అండదండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలియజేశారు ఎటువంటి నిరసన పడకుండా కార్యకర్తలందరూ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు బాబా షరీఫ్ మాట్లాడుతూ దేవలమ్మ నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గొడవ లేదని ఇక్కడ కార్యకర్తలు ఐక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు మండలంలోని అత్యధికంగా ఉన్నటువంటి మైనార్టీ సోదరులు దేవలమ్మ నాగారంలోనే ఉన్నారని వారు తెలియజేశారు మైనార్టీ సోదరులు ఆనాడు నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరకు కష్టపడి గెలిపించుకోవడంలో ముందు ఉంటారని ఉండాలని వారు మైనార్టీ సోదరులకు తెలియజేశారు కాలింగ్ శేఖర్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు పోయి ఒకరు ఎవరు సహాయ సహకారాలు అందజేస్తూ ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధి గెలుపు కోసం పాటుపడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రాబోవు ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో సర్పంచి అభ్యర్థిని గెలిపించుకోవడంలో కార్యకర్తలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని మనకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అండదండలు ఉన్నాయని మన గ్రామానికి రోడ్లు గాని సంఘ భవనాలు వాటర్ విషయంలో స్కూలు విషయంలో ప్రతి దానిలో ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తున్నారని బాబు కాలంలో రాజగోపాల్ రెడ్డి గారు సహాయ సహకారాలతో అనేక రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు గ్రహించి రాము కాలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మనందరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి ఇవ్వాలని తెలియజేశారు బీసీ ఎస్సీ ఓసి ఎవరికి అవకాశం వచ్చినా వారందరికీ నా సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ముందు ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురువు రాజన్న బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ పన్నాల రాజు రెడ్డి యూత్ కమిటీ అధ్యక్షులు డబ్బికార్ జ్ఞానేశ్వర్ చి చిమర్ల లింగస్వామి దోనూర్ వెంకటరామిరెడ్డి బొమ్మ సాలయ్య చింతల గణేష్ ఊదరి రమేష్ బాబర్ కొత్తపురం వెంకటరెడ్డి జహంగీర్ బొమ్మ తిరుమల్ కొయ్యాగుర బిక్షం పడమటి శివారెడ్డి జమ్మల రాములు బొంగు సాయి చీమకళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు వరకాంతం శేఖర్ రెడ్డి రావుల శ్రీశైలం పొట్ట నరసింహ,వరకాంతం లింగారెడ్డి,గుడూరు నర్సిరెడ్డి కోయిగుర బిక్షం చికిలమెట్ల ధనరాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## క్రీడలు జీవితంలో భాగం కావాలి

### క్రాంతి నగర్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ...



(ప్రజాగొంతుక ) : /బాచుపల్లి తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్ .....నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది నిర్వాహకులు గంజి కోటేశ్వరరావు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్ మరియు స్నేహితులు శ్రీధర్, బుగ్గారెడ్డి, జనరల్ సెక్రెటరీ నవీన్, కృష్ణ చైతన్య, రాజసూర ,వంశీ ,కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో రన్నర్స్ గా సచిన్ ఫ్యాన్స్ టీం నిలువగా విన్నర్స్ గా బ్లూ విక్టర్స్ టీం విజేతలుగా ట్రోఫీని గెలుపొందారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాచుపల్లి సీఐ ఉపేందర్ మాట్లాడుతూ...జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యం. యువత ఎప్పుడూ రోజుకు కనీసం ఒక గంట వ్యాయామం చేయాలని ముఖ్య సందేశాన్ని తెలుపుతూ వారిని ప్రోత్సహించి ట్రోఫీ మరియు ప్రైజ్ మనీ అందజేసి క్రికెట్ ఆడిన ప్లేయర్లను మరియు ఈ కార్యక్రమం నిర్వహించిన గంజి కోటేశ్వరరావు,గంజి ప్రభాకర్ ను సిఐ ఉపేందర్ ప్రత్యేకంగా అభినందించారు .

## ఘనంగా మల్లవరం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లవరం భాస్కర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్లవరం భాస్కర్ రెడ్డికి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించడం జరిగింది. మైనంపల్లి హనుమంతరావు ప్రియ శిష్యుడు, మైనంపల్లి హనుమంతరావు గారికి ముఖ్య అనుచరుడిగా గత 20 సంవత్సరాల నుండి హనుమంతరావు తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో గోమారం వెంకట్ రెడ్డి,అలాగే దొంతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లవరం వెంకట్ రెడ్డి, చుక్క శ్రీనివాస్, కుమ్మరి రాజు, ప్రవీణ్ నీరుడి స్వామి,కుంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నీ మర్యాదక పూర్వకంగా కలిసిన చల్లా లక్ష్మీకాంత్

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 22)సూర్యాపేట:మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని సూర్యాపేట క్యాంపు కార్యాలయం కు ఆదివారం వచ్చిన సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్,వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నవోదయ పోటీ పరీక్షలు సీట్ సాధించిన




ప్రజా గొంతుక న్యూస్కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయం నుండి నారాయణఖేడ్ లో నిర్వహించిన నవోదయ పోటీ పరీక్షలందు విద్యార్థి ఉత్తీర్ణత సాధించాడు.పాఠశాల యాజమాన్యం పిల్లలా పిల్లల తల్లిదండ్రు ఆనందం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా వాగ్దేవి విద్యాలయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దత్తు మాట్లాడుతూ..పిల్లల భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో వాగ్దేవి విద్యాలయం నిరంతరం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారిని మరింత ముందుకు వెళ్లేలా కృషి చేస్తున్నాం అని అన్నారు.విద్యార్థి పంకజ్ కుమార్ తండ్రి సురేష్,తల్లి భాగిర్తి భాయ్ ఆనందం వ్యక్తం చేశారు. మరియు ఉపాధ్యాయుల బృందం సంతోషం వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ ఆవిర్భావం

### -జేఏసీ చైర్మన్ గా మామిడాల నర్సింహులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట, జూన్ 22 : రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో 5 సంఘాలు(తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం, తెలంగాణ గ్రామపంచాయతీ కారోబర్ల సిబ్బంది యూనియన్, కారోబర్స్ అండ్ బిల్ కలెక్టర్ యూనియన్, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యునేటెడ్ అసోసియేషన్, బీఆర్టీయూ) అధ్యక్షతన జేఏసీ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జేఏసీ చైర్మన్ గా మామిడాల నర్సింహులు, వైస్ చైర్మన్గా బింగి గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కే.నాయుడు, కార్యదర్శిగా ఓరుగంటి రఘు, చాతల్ల సదానందం. గూని గంగారాం, కోశాధికారిగా సాదుల శ్రీకాంత్, పిల్లి రవి, ప్రచార కార్యదర్శిగా ఎండి. యాకూబ్ పాషా, సీహెచ్.మల్లాచారి, పి.బాలరాజు, మీడియా ఇంచార్జి తేలుకంటి మురళి, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఎస్.యజ్ఞనారాయణ, సాదుల శ్రీకాంత్, రత్నాపురం పద్మారావు, మామిడాల నర్సింహులు, ఎం.శ్రీధర్, సి.బాలరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు ఆమోదించారు. పాత పద్ధతినే కొనసాగించి జీవో.51 నుంచి కారోబార్లకు, బిలకలెక్టర్లకు మినహాయింపు ఇవ్వాలన్నారు. కారోబర్లందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలన్నారు. సీనియార్టీ ప్రకారంగా కారోబర్లందరిని రెగ్యులర్ చేయాలన్నారు. గ్రీన్ చాలెస్ ద్వారా అన్ని కేటగిరీల ఉద్యోగులకు సఫాయి. కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రిషన్ , పంపు ఆపరేటర్, ట్రాక్టర్ డ్రైవర్, కామాటి లకు ప్రతినెల జీతాలు చెల్లించాన్నారు.



## మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం

ప్రజా గొంతుక బచ్చన్నపేట, జూన్ 22 : మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం అని జనగామ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప అన్నారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బచ్చన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు బంగారు మహేష్ అధ్యక్షతన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో భారత దేశంలో జరిగిన గణనీయమైన మార్పులను మరియు సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో కరపత్రాలు పంచుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించినారు .ఇట్టి కార్యక్రమానికి జిల్లా నాయకులు బేజాడి బీరప్ప ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ ముఖ్య అంశాలు నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలనలో భారతదేశంలో జరిగిన గణనీయమైన మార్పులను , పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జనరల్ సెక్రెటరీ మిన్నెలాపురం జలంధర్ ,ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి, దాసారం ప్రవీణ్, మండల మెండలపాటి రమేష్, సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్, కక్కెళ్ళ గణేష్, చంద్రం,రాంబాబు,పరంధాములుకార్యకర్తలు సుమారు(25) మంది వరకు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లవరం భాస్కర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 22:మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లవరం భాస్కర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్లవరం భాస్కర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. మైనంపల్లి హనుమంతరావు ప్రియ శిష్యుడు మల్లవరం భాస్కర్ రెడ్డి. అలాగే దొంతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లవరం వెంకట్ రెడ్డి, చుక్క శ్రీనివాస్, కుమ్మరి రాజు, ప్రవీణ్ నీరుడి స్వామి,కుంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నన్ను నమ్మి ఈ బాధ్యత ఇచ్చింది అన్నెపు ప్రభు

## పార్టీ ఆశయాలను ప్రజల వద్దకు తీసుకెళ్తాను



శంషాబాద్, జూన్ 22(ప్రజా గొంతుక. తెలంగాణ బ్యూరో)శంషాబాద్ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నూతన సహాయ కార్యదర్శిగా అన్నెపు ప్రభు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నన్ను నమ్మి ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా నాయకత్వానికి, మండల సంఘానికి, కార్యకర్తలకు, కార్మిక నాయకులకు, అన్నీ విభాగాల సహచరులకూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అన్నారు.అంతేగాక,సీపీఐ పార్టీ ఆశయాల ప్రకారం నడుచుకుంటూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తాను. కార్మికుల హక్కులు, రైతుల సమస్యలు, పేదలకు ఇండ్ల స్థలాల వంటి అంశాలపై నిబద్ధతతో పనిచేస్తాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను" అని పేర్కొన్నారు."కార్యకర్తలు నా పక్కన నిలవాలని ఆశిస్తున్నాను. సహకారం అందించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్యపు ప్రభు తెలిపారు.

## బిఎస్పి జనగామ అసెంబ్లీ అధ్యక్షురాలు గా గందమాల నవనీత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలోని శనివారం విజయ ఫంక్షన్ హాల్ లో బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ ని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.జనగామ అసెంబ్లీ అధ్యక్షురాలు గా గందమాల నవనీత ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### గ్రామా గ్రామాన కార్యకర్తలు చైతన్యంతో ముందుకు రావాలి

### శంషాబాద్‌లో సీపీఐ మండల నాలుగో మహాసభ %-% కొత్త కమిటీ ఎన్నుకోలు

### సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన-

### నర్రగిరిని మండల కార్యదర్శిగా, అన్నెపు ప్రభును సహాయ కార్యదర్శిగా



శంషాబాద్, జూన్ 22(ప్రజా గొంతుక గొంతుక. రాజమోని రవీందర్ గౌడ్)

భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న వేళ, శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మహిళా మండలి భవనంలో జరిగిన సీపీఐ మండల నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు అన్యపు ప్రభు అధ్యక్షత వహించారు. మహాసభలో వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ%ొ%సీపీఐ వందేళ్లుగా దేశ ప్రజల కోసం పోరాడుతోంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచే ఈ పార్టీ ప్రేరణ పొందింది. భవిష్యత్తులో భూ సమస్యలపై, గిరిజన, దళితుల హక్కుల కోసం మరింత ఉద్ధృతంగా ఉద్యమాలు చేపట్టాలి. ఇండ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున భూ పోరాటాలు తప్పవు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు వెలికి తీసి ఉద్యమం చేయాలి" అని పిలుపునిచ్చారు.పానుగంటి పర్వతాలు (సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు)అన్నారు%ొ%"కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే ఈ దేశానికి రాజ్యాంగ హక్కులు వచ్చాయి. బడుగు వర్గాల కోసం పోరాడే ఏకైక పార్టీగా సీపీఐ నిలిచింది. పార్టీ శతాబ్ది సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహించాలి" అని పేర్కొన్నారు.

ఆర్. యాదగిరి (జిల్లా కార్యవర్గ సభ్యులు) వ్యాఖ్యలు%ొ%'ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలే సీపీఐ లక్ష్యం. మద్దతు ధరల కోసం, ఉపాధి హామీ, విద్య, ఆరోగ్య రంగాల్లో సరైన విధానాల కోసం ఉద్యమాలు కొనసాగుతాయి. ప్రతి కార్యకర్త ప్రజలలోకి వెళ్లాలి" అని పేర్కొన్నారు.నర్రగిరి (మండల కార్యదర్శి) మాట్లాడారు"మండలంలో పార్టీని బలోపేతం చేయాలన్నదే మా లక్ష్యం. గ్రామ స్థాయిలో కమిటీలను ప్రగాఢంగా ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమం చేస్తాం" అన్నారు.అన్నెపు ప్రభు (సహాయ కార్యదర్శి) పిలుపు%ొ%"పార్టీ కేవలం ఉద్యమాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకి వెళ్లి సామాజిక సేవలు కూడా చేయాలి. యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం" అని వివరించారు.ఇతర నాయకులు మాట్లాడుతూ%ొ

%జిలక రాజు "ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ ధోరణులపై తీవ్ర నిరసన తెలపాలి. యువత ఉద్యోగాల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలి" అన్నారు.నరేష్ నాయక్ "ప్రతి గ్రామంలో పార్టీ కార్యాలయాలు ఉండేలా కృషి చేస్తాం. పార్టీ శతాబ్ది వేళ, చారిత్రాత్మక కృషికి ఇది అంకురార్పణ కావాలి" అన్నారు.వెంకటేష్ "పార్టీని యువతలో ప్రాచుర్యం కలిగించాలి. విద్యారంగం, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది" అన్నారు.కొత్త కమిటీ ఏర్పాటైంది.

ఈ మహాసభలో 15 మందితో కూడిన సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్రగిరిని మండల కార్యదర్శిగా, అన్నెపు ప్రభును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు నేతలు ప్రకటించారు. అనంతరం నాయకులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. మహాసభ విజయవంతం చేయడంలో కార్యకర్తల కృషిని నాయకులు అభినందించారు.



